# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 25 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 113/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఈ టీ గుండెకు దివ్యౌషధం.. ఉదయాన్నే తీసుకుంటే గుండెపోటు జీవితంలో రాదట..!



## ఎన్నారైలకూ శ్రీవారి సేవా భాగ్యం

కొత్తగా 'గోసేవ' అందుబాటులోకి తెస్తాం

తితిదే ఈఓ శ్యామలరావు

**తిరుమల :** తితిదేలో మరింత పారదర్శకంగా సాంకేతిక సేవలు అమలు చేయనున్నట్లు తితిదే ఈఓ జె.శ్యామలరావు తెలిపారు. శనివారం స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే డయల్ యువర్ ఈఓ కార్యక్రమం జరిగింది. ఇందులో అదనపు ఈఓ వెంకయ్య చౌదరితో కలిసి ఈఓ పలు అభివృద్ధి ప్రణాళికలు వివరించారు. ఎన్నారైలూ శ్రీవారి సేవ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, గోమాత సేవ చేసేందుకు కొత్తగా 'గో సేవ'ను అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి: 'తిరుమలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి తితిదే పట్టణ ప్రణాళిక విభాగం ఏర్పాటు చేశాం. మొదటి దశలో శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతిలోని వేంకటేశ్వర స్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండ రామాలయం, తిరుమలలోని ఆకాశగంగ, పాపవినాశనం అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ తయారు చేసేందుకు చర్యలుచేపట్టాం' అని ఈఓ వెల్లడించారు. 14 దేశాల ఎన్నారైలతో వర్చువల్ సమావేశం: శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఈఓ ఆదేశించారు. తితిదే పరిపాలనా భవనంలో శనివారం 14 దేశాలకు చెందిన ఎన్నారైలతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించి, మాట్లాడారు. "వైద్యం, ఐటీ, ఇంజినీరింగ్

..2వ పేజీలో

ఆంధ్రప్రదేశ్‌కు మానవ వనరులు, సహజవనరుల పరంగా ఉన్న సానుకూలతలను ఉపయోగించుకొని వచ్చే 22 సంవత్సరాల్లో 15% వార్షిక వృద్ధి రేటు సాధించి, తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు ద్వితీయ, తృతీయశ్రేణి నగరాలనూ గతిశీలంగా తయారుచేయాలన్నది మా సంకల్పం.

–చంద్రబాబు





ప్రజలే కేంద్రంగా వాట్సప్ పరిపాలన... ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకొని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన సాగిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఇందులో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా వాట్సప్ గవర్నెన్స్ విధానం తీసుకొచ్చి 300కి పైగా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఈ విధానంలో 24 లక్షల మంది 42.5 లక్షలకు పైగా సేవలను వేగంగా అందుకున్నట్లు వివరించారు.

# రాష్ట్రాభివృద్ధికి చతుర్ముఖ వ్యూహం

## నీతి ఆయోగ్ పాలకమండలి భేటీలో సీఎం చంద్రబాబు

- 2047కల్లా 2.4 లక్షల కోట్ల డాలర్ల జీఎస్‌డీపీ మా లక్ష్యం
- ఏపీ అభివృద్ధిపై బ్లూ ప్రింట్ ప్రజంటేషన్
- వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు 3 ఉపసంఘాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన

2లో

**ఢిల్లీ:** వికసిత భారత్– 2047కి ఆంధ్రప్రదేశ్ వాటా కింద 2.4 లక్షల కోట్ల (2.4 ట్రిలియన్) డాలర్ల జీఎస్‌డీపీ సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యసాధన కోసం చతుర్ముఖ వ్యూహం అనుసరించనున్నట్లు ఆయన ప్రకటించారు. శనివారం దిల్లీలోని భారత్ మండపంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన నీతి ఆయోగ్ 10వ పాలకమండలి సమావేశంలో ఆయన 'స్వర్ణాంధ్ర–వికసిత్ భారత్ 2047'పై బ్లూ ప్రింట్‌ను ప్రదర్శించారు. సారవంతమైన భూములు, సుదీర్ఘ తీరప్రాంతం, విస్తారమైన ఖనిజసంపద, పర్యావరణ వైవిధ్యమే ఆంధ్రప్రదేశ్ బలాలని వెల్లడించారు. తూర్పు భాగంలో ఉన్న సుదీర్ఘమైన తీరప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు భౌగోళికంగా కలిసి వస్తుందని, దీన్ని ఆధారంగా చేసుకొని రాష్ట్రాన్ని ఆగ్నేయాసియా ముఖద్వారంగా మారుస్తామని ప్రకటించారు. ఆకాంక్షలతో నిండిన నైపుణ్యవంతమైన మానవ వనరులు రాష్ట్ర ప్రధాన బలమన్నారు. దేశంలో అందరి కంటే ముందు సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా తెలుగు సమాజం ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ప్రబలమైన ప్రభావం చూపుతోందన్నారు. ఆ బలాన్ని మరింతగా పెంపొందించేందుకు రాష్ట్రంలో ప్రపంచస్థాయి ఐటీ హబ్‌లు, పటిష్ఠమైన డిజిటల్ మౌలిక వసతులు కల్పించి స్టార్టప్స్ సంస్కృతిని ప్రోత్సహించబోతున్నట్లు చెప్పారు. ప్రతి రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, డేటా ఆధారంగా ప్రణాళికలు రూపొందించి స్పష్టమైన లక్ష్యాలు సాధించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

**ఇదీ మా అభివృద్ధి మంత్రం ఇదీ..** 1. పన్ను రాబడిని పెంచుకొని ఆర్థిక స్థిరత్వం సాధించడం. 2. విద్య, వైద్యం, పోషకాహారం, సామాజిక

# ప్రభుత్వమంటే మీకు... కృతజ్ఞత లేదా?



## ఇక వ్యక్తిగత చర్చలకు తావు లేదు...సమగ్ర విధానంతో సినీ పరిశ్రమ అభివృద్ధి

- ఎక్కువ మందికి అవకాశం కల్పిస్తేనే మేలు
- సంబంధిత విభాగాలతోనే చర్చలు
- సినిమా హాళ్లలో సౌకర్యాలపై దృష్టి
- రిటర్న్ గిఫ్ట్‌కు ధన్యవాదాలు
- ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

**అమరావతి:** 'రాష్ట్రంలో సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వం అనుకుంటోంది. ఈ రంగంలో ఉన్నవారి గౌరవ, మర్యాదలకు భంగం కలగకుండా చూస్తోంది. అలాంటిది తెలుగు సినీరంగంలో ఉన్న వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబును కనీసం మర్యాదపూర్వకంగా వారు కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంగా ప్రభుత్వం ముందుకు రావడం మినహా చిత్రరంగ అభివృద్ధి కోసం సంఘటితంగా వచ్చింది లేదు' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కార్యాలయం పేర్కొంది. ఈ మేరకు శనివారం ఓ సుదీర్ఘ ప్రకటన జారీచేసింది. అందులో సినీ పరిశ్రమకు సంబంధించిన అనేక విషయాలను ప్రస్తావించింది. ఆ వివరాలివీ..

**సంఘటితంగా ఎందుకు రారు? ..** 'సినీ పరిశ్రమ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచించినా ఎవరూ సానుకూలంగా స్పందించలేదు. తెలుగు అగ్రనటులను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఎలా ఇబ్బందులు పెట్టిందో తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వంటి సంఘాలు మరిచిపోయినట్లున్నాయి. రూ.కోట్ల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్నివిధాలా ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు సృజనాత్మకత ముడిపడిన ఈ రంగంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదని కూటమి పార్టీలు ఎన్నికల ముందు కూడా స్పష్టంగా చెప్పాయి. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులు పెట్టిందో నిర్మాతలు ఇప్పుడు మరిచిపోతే ఎలా? ఎన్నికల ముందు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చెప్పినట్లుగా కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు. అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ప్రభుత్వం

..2వ పేజీలో

# రాష్ట్రాభివృద్ధికి చతుర్ముఖ వ్యూహం

**(మొదటిపేజి తరువాయి)** భద్రత, ప్రాథమిక స్థాయిలో మౌలిక వసతుల కల్పన, డీబీటీ/ పీ4 విధానాల అమలు ద్వారా రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించి, వారికి సాధికారత కల్పించడం. 3. మానవ వనరులు, ఆర్థిక వనరుల సామర్థ్యాన్ని పెంచడం, మూలధన వ్యయం పెంచి ఆస్తులు సృష్టించడం, పీపీపీ, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ విధానంలో మౌలిక వసతులను కల్పించడం. 4. ఉద్యోగాల సృష్టి, కార్మికశక్తి పెంపుదల ద్వారా సంపద సృష్టించడం.

**ఏపీ బ్లూప్రింట్‌కు ప్రధాని ప్రశంస...** ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ప్రస్థానాన్ని చాటిన ఈ బ్లూ ప్రింట్‌ను ప్రధాని మోదీ ప్రశంసించారు. చంద్రబాబు హయాంలో తీసుకొచ్చిన సంస్కరణలను గుర్తు చేశారు. 'ఏపీలో అమలు చేసిన సంస్కరణలను అన్ని రాష్ట్రాలూ అధ్యయనం చేయాలి. చంద్రబాబు ప్రదర్శించిన బ్లూప్రింట్‌లో చాలా అంశాలు ఉన్నాయి. అవి ఇతర రాష్ట్రాలకూ పనికొస్తాయి' అని ప్రధాని పేర్కొన్నారు.

**మోదీ పాలన.. దేశాభివృద్ధికి పునాది...** మోదీ పదేళ్ల పాలన దేశానికి బలమైన పునాదులు వేసిదంటూ ఆయన నాయకత్వ పటిమను చంద్రబాబు ప్రశంసించారు. జన్‌ధన్‌– ఆధార్‌– మొబైల్, స్వచ్ఛభారత్, జల్‌జీవన్ మిషన్, జీఎస్టీ అమలు, మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, స్టార్టప్, స్టాండప్ ఇండియా, పీఎం గతిశక్తి, నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైప్‌లైన్, స్కిల్ ఇండియా కార్యక్రమాలు దేశానికి ఉన్న బలాలను వెలికితీసి ప్రబలమైన ఆర్థిక శక్తిగా అవతరించేందుకు దోహదం చేశాయని వివరించారు. దానివల్లే 2014లో ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థల్లో పదో స్థానంలో ఉన్న భారత్ ఇప్పుడు 4వ స్థానానికి చేరిందన్నారు. ఇదే వేగంతో ముందుకెళితే 2027 నాటికి 3, 2047 నాటికి 1 లేదా 2వ స్థానానికి భారత్ చేరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో శనివారం నీతి ఆయోగ్ 10వ పాలకమండలి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ, నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, కుమారస్వామి, రామ్మోహన్‌నాయుడులతో వివిధ రాష్ట్రాల సీఎంలు, ఉన్నతాధికారులు. చిత్రంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులు ఎం.కె.స్టాలిన్, చంద్రబాబునాయుడు, దేవేంద్ర ఫడణవీస్, రేవంత్‌రెడ్డి తదితరులు

**పది సూత్రాలే ప్రామాణిక మార్గదర్శకాలు..** రాష్ట్రంలో సమ్మిళితంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి పది సూత్రాలను మార్గదర్శకంగా అనుసరించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

1. పేదరిక నిర్మూలన, 2. జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి, 3. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించి ఉపాధి సామర్థ్యం పెంపు, 4. రాష్ట్రమంతటికీ నీటి భద్రత కల్పన. 5. రైతులకు ఆధునిక సాంకేతికత అందుబాటులోకి తెచ్చి ఉత్పాదక సామర్థ్యం పెంపు, 6. సరకు రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు ప్రపంచస్థాయి అత్యుత్తమ లాజిస్టిక్ విధానాల అమలు, 7.విద్యుత్తు, ఇంధనం ధరల తగ్గింపు, 8. అత్యంత కచ్చితత్వంతో ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పారిశ్రామిక ఉత్పత్తుల తయారీ 9. స్వచ్ఛాంధ్ర కార్యక్రమ నిర్వహణ ద్వారా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచడం, మరోవైపు చెత్త ద్వారా సంపద సృష్టి. 10. అన్ని కోణాల్లో డీప్‌టెక్‌ను తీసుకురావడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతామని వివరించారు.



**గత ఐదేళ్ల పాలన ఓ పీడకల...** గత ఐదేళ్ల పాలన రాష్ట్రానికి ఒక పీడకలగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ఐదేళ్లలో వచ్చిన అభివృద్ధి ఊపును తర్వాత ఐదేళ్ల పాలన దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల హయాంలో ట్యాక్స్‌– జీఎస్‌డీపీ నిష్పత్తి కనిష్ఠ స్థాయికి పడిపోయినట్లు చెప్పారు. సేవా రంగం పూర్తిగా నష్టపోయిందని, ఆదాయ మార్గాలు కుంచించుకుపోయాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి సర్వీస్ సెక్టార్‌ను ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్రం విడిపోయిన తొలి ఐదేళ్లలో సేవా రంగం వాటా 44% ఉండగా 2023–24 నాటికి 42 శాతానికి పడిపోయిందన్నారు. దీన్ని 2047–48 నాటికి 51%కి తీసుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం స్థూల ప్రణాళిక రూపొందించి దాని అమలు తీరును జిల్లా నుంచి మండల స్థాయి వరకు సూక్ష్మస్థాయిలో పరిశీలించబోతోందని చంద్రబాబు చెప్పారు. 12 థీమాటిక్, 10 సెక్టోరల్ ప్లాన్లు రూపొందించి వాటి అమలును రియల్‌టైమ్‌లో పర్యవేక్షిస్తూ ముందుకెళ్లనున్నట్లు చెప్పారు.

**4 వ్యూహాత్మక ప్రాంతాలుగా అభివృద్ధి...** ఆంధ్రప్రదేశ్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలు– ఓర్వకల్లు, గోదావరి జోన్లుగా విభజించి ప్రాంతీయంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో అతి పెద్ద నగరమైన విశాఖపట్నాన్ని ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమరావతిలో క్వాంటం వ్యాలీ, కర్నూలు– ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, విశాఖపట్నంలో మెడిటెక్ జోన్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వీటికి తోడు విశాఖ– చెన్నై, హైదరాబాద్– బెంగళూరు, చెన్నై– బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్లలో పారిశ్రామిక నగరాల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో బ్లూ, వైట్‌కాలర్ జాబ్‌లు సృష్టించి ప్రత్యక్షంగా, పరోక్షంగా పనిచేసే వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. సౌర, పవన, బ్యాటరీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, పంప్డ్ స్టోరేజీ ఉత్పత్తి ద్వారా రాష్ట్రాన్ని దేశ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తయారుచేసే దిశగా పనులు ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాష్ట్రంలో నవకల్పనలను ప్రోత్సహించి పరిశ్రమ– విద్యా రంగం మధ్య అనుసంధానాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. వర్క్ ఫ్రం హోం విధానాన్ని ప్రోత్సహించాలన్నది తమ ప్రధాన లక్ష్యమన్నారు.


**ప్రతిష్ఠాత్మకంగా పీ4 విధానం అమలు...** సమాజంలో అత్యధిక ఆదాయం ఉన్న తొలి 10% మందిని అత్యల్ప రాబడి ఉన్న చివరి 20% మందితో అనుసంధానం చేసి.. వారి అవసరాలు, ఆకాంక్షలను తీర్చడం ద్వారా 2029కల్లా రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, వేగంగా విస్తరిస్తున్నట్లు చెప్పారు. దీనికితోడు సమాజంలో అసమానతలు తగ్గించి, ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రభుత్వ కార్యక్రమాలనూ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సేవలు ఎంతమందికి అందుతున్నాయి, ఎంతమందికి చేరడం లేదన్నది తెలుసుకోవడానికి పథకాలను మ్యాపింగ్ చేస్తున్నట్లు చెప్పారు.

**సంస్కరణలతో జీఎస్‌డీపీ వృద్ధిలోమూడో స్థానంలో ఉమ్మడి ఏపీ...** గతంలో చేపట్టిన సంస్కరణల కారణంగా రెండు దశాబ్దాల కాలంలో జీఎస్‌డీపీ వృద్ధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేశంలో మూడో స్థానంలో నిలిచినట్లు చంద్రబాబు వెల్లడించారు. ఐటీ, ఇంధనం, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో తీసుకొచ్చిన సంస్కరణలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను వేగంగా మారుస్తాయనడానికి కర్ణాటక, ఉత్తరాఖండ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లే ఉదాహరణ అని చెప్పారు. వార్షిక వృద్ధిరేటు ప్రస్తుతం ఉన్న 7.5% నుంచి 15%కి పెరిగితే ప్రజల తలసరి ఆదాయం 4.7 రెట్లు పెరుగుతుందని చంద్రబాబు వెల్లడించారు. రాజకీయ నాయకత్వం, బ్యూరోక్రసీ ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని సాంకేతికత ఆధారంగా 2047 వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**వృద్ధి వేగవంతానికి మూడు ఉపసంఘాలు** వికసిత్ భారత్– 2047 లక్ష్యాన్ని వేగంగా సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ సహకారంతో రాష్ట్రాల్లో మూడు ఉపసంఘాలను ఏర్పాటు చేయాలని చంద్రబాబు సూచించారు. మొదటి ఉపసంఘం: జీడీపీ వృద్ధిని పెంపొందించే లక్ష్యంగా దీన్ని ఏర్పాటు చేయాలి. పెట్టుబడులు, వస్తూత్పత్తి, ఎగుమతులు, ఉద్యోగాల కల్పనలపై ఈ గ్రూప్ దృష్టి సారించాలి. ఇందులో పీపీపీ విధానంలో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చేలా చూడాలి. రెండో ఉపసంఘం: జనాభా నిర్వహణ దీని లక్ష్యం కావాలి. జనాభాపరంగా ఉన్న సానుకూలతలను ఉపయోగించుకుంటూనే భవిష్యత్తులో వయోభారం, సంతాన సాఫల్య నిష్పత్తి తగ్గిపోవడం ద్వారా ఎదురయ్యే సవాళ్లను అధిగమించడంపై ఈ గ్రూప్ దృష్టి సారించాలి. మూడో ఉపసంఘం: సాంకేతిక ఆధారిత పరిపాలనపై ఇది దృష్టి సారించాలి. కృత్రిమ మేధ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకొని రియల్‌టైంలో ప్రజా సమస్యలను పరిష్కరించే పరిపాలనా విధానాలు అమలు చేయాలి. టీం ఇండియాలా మనం పనిచేయాలి.. కేంద్రం–రాష్ట్రాలు కలిస్తే ఏదీ అసాధ్యం కాదు... అభివృద్ధి మరింత వేగం పుంజుకోవాలి... నీతి ఆయోగ్ సమావేశంలో మోదీ...

# ప్రభుత్వమంటే మీకు కృతజ్ఞత లేదా?

**(మొదటిపేజి తరువాయి)** తగు విధంగా ప్రోత్సహించింది' అని పవన్‌కల్యాణ్ కార్యాలయం పేర్కొంది. 'సినిమా వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బంది పడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. సినిమా రంగం వారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి టికెట్ ధరలు పెంచాలని కోరడం ఎందుకు? అందరూ కలిసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించాలని పవన్‌కల్యాణ్ గతంలోనే సూచించారు.



దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేష్‌బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమను అభివృద్ధి చేయవచ్చని కూడా పవన్‌కల్యాణ్ చెప్పారు. అయినా ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి టికెట్ ధరలు పెంచాలంటూ సినిమాటోగ్రఫీ శాఖకు అర్జీలు ఇస్తున్నారు. దానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోంది' అని చెప్పింది.

**థియేటర్ల ఆదాయంపై ఆరా..** 'ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యవేక్షణలో సంబంధిత శాఖలతో సినిమా రంగం అభివృద్ధిపై ఇప్పటికే కొన్ని చర్చలు చేశారు. ఇందులో ఎగ్జిబిటర్లు, పంపిణీదారులు ఒక గ్రూప్‌గా ఏర్పడి చేస్తున్న వ్యవహారాలతో పాటు ప్రేక్షకులు వెచ్చిస్తున్న మొత్తాలకు అనుగుణంగా సౌకర్యాలు ఉన్నాయా అనే అంశాలను ఇదివరకే చర్చించారు. థియేటర్లను యజమానులు నడపడం లేదని, లీజుదారుల చేతిలోనే అవి ఉన్నాయని అధికారులు తెలిపారు. లీజుదారుల నుంచి పన్ను సక్రమంగా వస్తోందా లేదా? చిత్రాలకు ధరలు పెంచినప్పుడు ఆ మేరకు పన్ను ఆదాయం పెరిగిందా లేదా అని కూడా పన్నుల విభాగం పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు. రాయలసీమ జిల్లాల్లో థియేటర్ల నుంచి వచ్చే ఆదాయంపైనా ఈ సందర్భంగా చర్చించారు. టికెట్ అమ్మకాలకు, వచ్చే పన్నుకు అంతరం ఏ మేరకు ఉందో చూడాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సినిమాహాళ్లలో పారిశుద్ధ్య పరిస్థితులను కూడా స్థానిక సంస్థల ద్వారా పర్యవేక్షించనున్నారు. ప్రేక్షకుల నుంచి ప్రభుత్వానికి తరచూ వస్తున్న ఫిర్యాదుల్లో సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలు అత్యధికంగా ఉండటం, మంచినీళ్ల సదుపాయం సక్రమంగా లేకపోవడం వంటివి ఉంటున్నాయి. వీటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయనున్నారు. ఈ మేరకు తూనికలు కొలతల అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లతో తనిఖీలు చేయిస్తూ ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందిస్తారు. ఈ అంశాలపై పౌరసరఫరాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ, హోం, వాణిజ్య పన్నులు, రెవెన్యూ శాఖల మంత్రులతో పవన్‌కల్యాణ్ త్వరలో చర్చించనున్నారు' అని ఉపముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది.

**మల్టీప్లెక్సులపై ఆరా?...** 'రాష్ట్రంలో మల్టీప్లెక్స్ స్థాయి సినిమాహాళ్లు ఎన్ని ఉన్నాయో తెలియజేయాలని ఇప్పటికే సినిమాటోగ్రఫీ శాఖ అధికారులను నివేదిక కోరారు. కొన్ని పట్టణాల్లో సింగిల్ థియేటర్లను కూడా రెండు మూడు స్క్రీన్లుగా విభజించి మల్టీప్లెక్స్ విధానంలో నడుపుతున్నారు. వాటిలో టికెట్ ధరలు, సింగిల్ థియేటర్ టికెట్ ధరలకు ఏమైనా వ్యత్యాసం ఉందా? కౌంటర్‌లో ఏ ధరకు అమ్ముతున్నారో ఆరాతీస్తున్నారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో ఉన్న మల్టీప్లెక్సుల నిర్వహణ వాటిలోని టికెట్ల ధరలు, ఆహార పదార్థాలపై దృష్టి సారిస్తారు' అని పేర్కొంది. 'సమగ్ర ఫిల్మ్ అభివృద్ధి విధానం ద్వారా రాష్ట్రంలో సినిమా రూపకల్పన నుంచి వాణిజ్యం వరకు 24 విభాగాల్లో నైపుణ్యాల పెంపుదల, అధునాతన సాంకేతికత వినియోగంపై ప్రత్యేకదృష్టి పెట్టాలని పవన్‌కల్యాణ్ యోచిస్తున్నారు. పరిశ్రమ హోదా కల్పించడంతోనే సరిపుచ్చకుండా యువతలోను, ఇప్పటికే చిత్రరంగంలో ఉన్నవారికి నైపుణ్యాల అభివృద్ధి కోసం అవసరమైన శిబిరాలు, సెమినార్లు, సింపోజియమ్స్ వంటివి నిర్వహిస్తారు. సినిమా రంగంలో స్టూడియో నుంచి సినిమా హాల్ వరకు ఉండే విభాగాల్లో గుత్తాధిపత్యం కంటే ఎక్కువమందికి అవకాశం కల్పిస్తేనే పెట్టుబడులు పెరిగి పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది. ఈ దిశగానే పవన్‌కల్యాణ్ ఆలోచన చేశారు. సమగ్ర విధానం ద్వారా రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు' అని పవన్‌కల్యాణ్ కార్యాలయం వివరించింది.

**వ్యక్తిగత చర్చలకు తావు లేదు...** 'సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్న పవన్‌కల్యాణ్‌కు తెలుగు సినిమాకు చెందిన కొందరు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను కూడా తగిన విధంగా స్వీకరించాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఆ రిటర్న్ గిఫ్ట్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఇక నుంచి వ్యక్తిగత విజ్ఞాపనలు, చర్చలకు తావు లేదు. సంబంధిత విభాగాల ప్రతినిధులతోనే చర్చిస్తారు. వాటినే సంబంధిత విభాగాలకు పంపిస్తారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా ఇస్తూ కూటమి ప్రభుత్వం ఓ విధానం ప్రకటించింది. అదే విధంగా సినిమా రంగం అభివృద్ధికీ ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆలోచించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించనున్నారు. అనంతరం సమగ్ర సినిమా అభివృద్ధి విధానాన్ని ప్రకటిస్తారు' అని పవన్ కార్యాలయం వివరించింది.

**నిర్మాతల స్పందన ఇలా..** తెలుగు సినీ పరిశ్రమలోని వారెవరికీ కనీస కృతజ్ఞత లేదని, వారు ఇప్పటి వరకు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలవలేదని.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై నిర్మాత నాగవంశీ 'ఎక్స్'లో స్పందించారు. 'అవసరమైనచోట దృష్టి పెట్టాల్సిన సమయంలో అనవసరమైన సమస్యలను సృష్టించారు. ఇప్పుడవి మరింత పెద్దవయ్యాయి. కామన్‌సెన్స్ ఉపయోగించి ఉంటే ఆ సమస్యలు తలెత్తేవి కాదు' అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. 'రాజకీయాల రొచ్చులో ఇండస్ట్రీ నలుగుతుందనేది ఇప్పటికైనా నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు గ్రహించాలి. ఇలాంటి సినిమా పరిశ్రమ నుంచి వెళ్లి డిప్యూటీ సీఎం అయిన ఒకరినే మనం అసహనానికి గురిచేశామంటే.. మన ఐకమత్యం ఏ స్థాయిలో ఉందో ప్రశ్నించుకునే సమయం వచ్చింది' అని మరో నిర్మాత బన్నీ వాస్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఎన్నారైలకూ శ్రీవారి సేవా భాగ్యం

**(మొదటిపేజి తరువాయి)** తదితర విభాగాల్లో సేవలందించేందుకు ఎన్నారైలు ముందుకు వస్తున్నారు. వారి సేవలను వినియోగించుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలి' అని అధికారులను ఆదేశించారు. 'కొందరి ప్రోద్బలంతోనే తిరుమలలో నమాజు': తిరుమలలోని కల్యాణ వేదికలో ఓ ముస్లిం వ్యక్తి నమాజు చేసిన ఘటనకు సంబంధించి పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడైనట్లు తితిదే ఈఓ జె.శ్యామలరావు తెలిపారు. శనివారం స్థానిక అన్నమయ్య భవనంలో మాట్లాడుతూ.. కొందరి ప్రోద్బలంతోనే సదరు వ్యక్తి కల్యాణ వేదికలో నమాజు చేసినట్లు తేలిందని, దేవాదాయశాఖ చట్టం ప్రకారం నిందితుడిపై చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

## లిక్కర్ స్కామ్ కేసు
## ఈడీకి ఇవ్వాలి:సీఎం రమేశ్

**ఏపీ లిక్కర్ స్కాం కేసును ఈడీకి ఇవ్వాలని సీఎం రమేశ్ డిమాండ్ చేశారు. జగన్ పాలనలో జరిగిన అవినీతులను కట్టడి చేయాలని, సిట్ దర్యాప్తు తగినంత కాలేదని పేర్కొన్నారు.**

**న్యూఢిల్లీ :** 'వైసీపీ ప్రభుత్వ హాయాంలో ఏపీలో జరిగిన మద్యం కుంభకోణంలోనే కాదు... ఇతర అవినీతి కుంభకోణాల్లోనూ మాజీ సీఎం వైఎస్ జగన్ జైలుకు వెళ్లడం ఖాయం' అని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. శనివారం ఆయన తన అధికారిక నివాసంలో మీడియాతో మాట్లాడారు. 'మద్యం కుంభకోణం దర్యాప్తులో సిట్ చాలా విషయాల్లో విచారణను వదిలేసింది. నన్ను పిలిస్తే సిట్‌కు చాలా విషయాలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నా. లిక్కర్ స్కాం దర్యాప్తునకు సిట్ సరిపోదు. ఈడీ, సీబీఐతో దర్యాప్తు చేయించాలి. ఢిల్లీ లిక్కర్ స్కాం రూ.200–300 కోట్లు అయితే ఏపీ లిక్కర్ స్కాంలో రూ.వేల కోట్ల దందా జరిగింది. సిట్ దర్యాప్తులో ఇంకా చాల విషయాలు బయటకు రావాల్సిన అవసరం ఉంది. లిక్కర్ స్కామే కాకుండా జగన్ పాలనలో జరిగిన మైనింగ్, ఇసుక, భూదందాలనూ కూటమి ప్రభుత్వం వదలదు. మద్యం కుంభకోణానికి సంబంధించిన సాంకేతిక ఆధారాలు ఉన్నాయి. ఎవరూ తప్పించుకోలేరు. విదేశాలకు పారిపోయిన మద్యం కుంభకోణం నిందితులకు రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చి మరీ అరెస్టు చేస్తాం. మద్యం కుంభకోణంలో జగన్ పాత్రకు సంబంధించిన ఆధారాలు దర్యాప్తు సంస్థలు సేకరిస్తున్నాయి. విచారణ ఎదుర్కొనేందుకు జగన్ సిద్ధంగా ఉండాలి. అమరావతి అభివృద్ధితో తనకు రాజకీయంగా పుట్టగతులు ఉండవని తెలుసుకున్న జగన్... అక్కసుతో రాజధానిపై విషం కక్కుతున్నారు. జగన్ తన కోసం రూ.540 కోట్లు పెట్టి విశాఖపట్నంలో రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్నారు. తాడేపల్లి, బెంగళూరు, హైదరాబాద్‌లో ప్యాలెస్‌లను కట్టుకున్నారు. ఏపీ ప్రజలకు మాత్రం రాజధాని వద్దా? అమరావతి రాజధాని నిర్మాణానికే కాకుండా జగన్ చాలా అడ్డంకులు సృష్టిస్తున్నారు. అమరావతి రాజధానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుంది. జగన్ హాయాంలో ఏపీలో జరిగిన లిక్కర్ స్కాం కంటే అతిపెద్ద భారీ కుంభకోణం విద్యుత్ స్కాం జరిగింది. సెకీ ఒప్పందం విషయంలో జగన్ అబద్ధాలు చెబుతున్నారు. వైఎస్ జగన్‌కు దేశభక్తి లేదు, కేవలం డబ్బు భక్తి మాత్రమే ఉంది. ఆపరేషన్ సిందూర్ గురించి జగన్ కనీసం ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడలేదు?' అని సీఎం రమేశ్ ప్రశ్నించారు.

## బెజవాడ, విశాఖల్లో బాంబు బెదిరింపు కలకలం

**బీసెంట్ రోడ్డు, రైల్వేస్టేషన్లలో తనిఖీలు**

**పోలీసు కంట్రోల్ రూంకే ఫోన్‌చేసిన ఆగంతకుడు**

**విశాఖలో ఎల్‌టీటీకి బెదిరింపు**

**విజయవాడ :** బెజవాడను శనివారం బాంబు బెదిరింపు కాల్ కలవర పెట్టింది. అలాగే ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెసలో బాంబు పెట్టిన ట్లు ఫేక్ కాల్ రావడంతో విశాఖ రైల్వేస్టేషన్‌లోనూ కలకలం రేగింది. చివరికి ఎక్కడా ఎలాంటి బాంబు ఆనవాళ్లు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. శనివారం ఉదయం విజయవాడ బీసెంట్ రోడ్డు, రైల్వేస్టేషన్‌లలో బాంబులు అమర్చినట్టు ఓ ఆగంతకుడు పోలీసు కంట్రోల్ రూముకే ఫోన్ చేశాడు. హిందీలో మాట్లాడిన ఆగంతకుడు.. ముందుగా బీసెంట్ రోడ్డు పేరు చెప్పాడు. తర్వాత స్టేషన్.. అని మాత్రమే చెప్పి ఫోన్ కట్ చేశాడు. అప్రమత్తమైన కంట్రోల్ రూం సిబ్బంది ఉన్నతాధికారులకు తెలియజేశారు. వా రు స్థానిక పోలీసులతోపాటు సిటీ సెక్యూరిటీ వింగ్, ఏఆర్, బాంబు డిటెక్టివ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపారు. ఆగంతకుడు స్టేషన్.. అని చెప్పడంతో పోలీసులు రైల్వేస్టేషన్‌లో సోదాలు నిర్వహించారు. అణువణువూ జల్లెడ పట్టారు. రాఘవయ్య పార్కు నుంచి ఏలూరు రోడ్డు వర కు ఉన్న బీసెంట్ రోడ్డు మొత్తాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎక్కడా బాంబు ఛాయలు గానీ, దాని మూలాలు గానీ కనిపించలేదు.

**విశాఖ స్టేషన్‌లో తనిఖీలు..** ముంబై నుంచి విశాఖపట్నం వస్తున్న రైలు(18520)లో బాంబు ఉందని బెదిరింపు కాల్ రావడంతో శనివారం విశాఖ రైల్వే స్టేషన్లో కలకలం రేగింది. ఆ రైలులో బాంబు ఉందని రైల్వే అధికారులకు అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ రావడం తో జీఆర్‌పీ, టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులు అప్రమత్తమై తనిఖీలు చేయగా ఏమీ లేదని తేలింది.

### ఈ టీ గుండెకు దివ్యౌషధం.. ఉదయాన్నే తీసుకుంటే గుండెపోటు జీవితంలో రాదట..!

రోజు ఉదయం నిద్ర లేవగానే చాలామంది టీతోనే తమ రోజును ప్రారంభిస్తారు. రోజువారి జీవితంలో టీ కీలక పాత్ర పోషిస్తుంది. ఎక్కువ మంది ప్రతిరోజూ రెండు నుంచి మూడుసార్లు టీ తప్పకుండా తాగుతూ ఉంటారు. ప్రతిరోజు టీ తాగడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా మానసిక రుగ్మతలు తొలగిపోతాయని, కొత్త ఉత్తేజం కలిగిస్తుందని పలు పరిశోధనలు చెబుతున్నాయి. కానీ, టీ అతిగా తాగడం మంచిది కాదని కొంతమంది నిపుణులు చెబుతున్నారు. టీకి బదులుగా బ్లాక్ టీ తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు పొందుతారని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. బ్లాక్ టీలో లభించే కొన్ని ఫ్లేవనాయిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. అలాగే బ్లాక్ టీ తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా పూర్తిగా తగ్గుతాయి. దీనివల్ల స్ట్రోక్ రాకుండా ఉంటుంది. బ్లాక్ టీలో లభించే కొన్ని ఫ్లేవనాయిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. అలాగే బ్లాక్ టీ తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా పూర్తిగా తగ్గుతాయి. దీనివల్ల స్ట్రోక్ రాకుండా ఉంటుంది. కొంతమందిలో బ్లాక్ టీ రోజు ఉదయం తాగడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా తొలగిపోతాయట. ముఖ్యంగా పొట్ట ఉబ్బరం, మలబద్ధకం సమస్యలు దూరమవుతాయి. కొంతమందిలో బ్లాక్ టీ తాగడం వల్ల రక్తపోటు కూడా నియంత్రణలో ఉంటుంది. దీనివల్ల గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. కొంతమందిలో బ్లాక్ టీ రోజు ఉదయం తాగడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా తొలగిపోతాయట. ముఖ్యంగా పొట్ట ఉబ్బరం, మలబద్ధకం సమస్యలు దూరమవుతాయి. కొంతమందిలో బ్లాక్ టీ తాగడం వల్ల రక్తపోటు కూడా నియంత్రణలో ఉంటుంది. దీనివల్ల గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. కొంతమందిలో బ్లాక్ టీ తాగితే శరీర బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అంతేకాకుండా సులభంగా బరువు తగ్గిపోతారు. ఇప్పటికే తీవ్ర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఎలాంటి చక్కెర లేకుండా బ్లాక్ టీ తాగడం చాలా మంచిది. పాలతో చేసిన టీలతో పోలిస్తే బ్లాక్ టీలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. సంతృప్త కొవ్వులు అస్సలు ఉండవు. కొంతమందిలో బ్లాక్ టీ తాగితే శరీర బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అంతేకాకుండా సులభంగా బరువు తగ్గిపోతారు. ఇప్పటికే తీవ్ర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఎలాంటి చక్కెర లేకుండా బ్లాక్ టీ తాగడం చాలా మంచిది. పాలతో చేసిన టీలతో పోలిస్తే బ్లాక్ టీలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. సంతృప్త కొవ్వులు అస్సలు ఉండవు. బ్లాక్ టీ గట్ ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతుంది. బ్లాక్ టీ లో నిర్దిష్టమైన గట్ మైక్రోబయోమ్ ఉంటుంది.



# రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో గ్రౌండ్స్ అభివృద్ధే ఏసీఏ లక్ష్యం

**ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్**

**మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపి బస్తిపాటి లతో కలిసి గ్రౌండ్ పరిశీలన**

**గ్రౌండ్ వివరాలు తెలిపిన కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**ఎన్టీఆర్ బ్యూరో మే 24సూర్య న్యూస్:** రాబోయే కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం క్రీడాంధ్రప్రదేశ్ కానుంది.రాష్ట్రంలోని





క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రతి నియోజకవర్గంలో గ్రౌండ్స్ అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావటమే లక్ష్యంగా ఏసీఏ కృషి చేస్తుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.కర్నూలు పట్టణం మునగాలపాడు ప్రాంతంలోని కర్నూలు డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని క్రికెట్ గ్రౌండ్ ను శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూల్ ఎంపి బస్తిపాటి నాగరాజు లతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ పరిశీలించారు. కలెక్టర్ రంజిత్ బాషా ను గ్రౌండ్ వివరాలు ఎంపి కేశినేని శివనాథ్ తెలుసుకున్నారు.మంత్రి టీజీ భరత్, కర్నూల్ ఎంపి బస్తిపాటి నాగరాజు సహకారంతో త్వరలోనే మునగాల పాడులోని క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపి కేశినేని శివనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్రికెట్ గ్రౌండ్ ను అభివృద్ధి చేస్తే కర్నూల్ కు కొత్త కళ సంతరించుకుంటుదన్నారు. మౌలిక సదుపాయాలు లేక యువత క్రీడాల పై దృష్టి పెట్టడం లేదని, యువతను క్రీడల వైపు ప్రోత్సహించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవింద రెడ్డి, కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్ లతో పాటు కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పలు విభాగాల ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

**జిల్లాలో గిరిజనులకు దర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025**

# పక్కాగా అమలవ్వాలి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేయాలి**

**జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 24సూర్య న్యూస్:** గిరిజన ప్రాంతాలలో గిరిజనుల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తి ఆభ జన జాతీయ



గ్రామ ఉత్కర్ష అభయాన్ – 2025 పథకాన్ని పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశిస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈ కార్యక్రమం పై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన ప్రాంత సముదాయాల్లో సురక్షిత గృహనిర్మాణం, శుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, పోషకాహారానికి మెరుగైన ప్రాప్యత, విద్యుత్ సరఫరా, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగ ప్రచారం, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ వంటి రంగాలపై విస్తృత పరిషత్ విస్తృత ప్రచారం కల్పిస్తూ సంబంధిత అంశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే సందర్భంలో జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్ మరియు జన్ ధన్ అకౌంట్లను తప్పనిసరిగా ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీవోలను, ఎమ్మార్వో తదితరులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా గిరిజన ప్రాంతాల్లో సామాజిక–ఆర్థిక అభివృద్ధికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు సంతోషదాయకం

**:ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట మే24 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నందిగామ మధ్యలో డిఫెన్స్ క్లస్టర్ మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ,రాష్ట్రముఖ్య మంత్రి నారాచంద్రబాబు



నాయుడుకు, రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ కు,నారా లోకేష్ కు ,దీని ఏర్పాటు కోసం కృషి చేసిన ఎంపీ కేశినేని చిన్ని కి స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విషయంపై శనివారం తాతయ్య నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటిసారిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జగ్గయ్యపేట చుట్టుప్రక్కల వేలాది ఎకరాల భూములు ఉన్నవని గతంలో కూడా దీని మీద ఇండస్ట్రియల్ ఏర్పాటు చేయాలని చెబుతూ లేఖను ఇవ్వడం జరిగింది.సీఎం దానికి స్పందిస్తూ వెంటనే దీన్ని త్వరితగతిన చూడాలని క్రింది స్థాయి అధికారులకు సూచించారు.కొన్ని రోజుల క్రితం జగ్గయ్యపేట చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీశాతోకలిసిపరిశీలించారు.అనుకూలమైన పరిస్థితులు ఉండడంతో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.దీని ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గం లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఇది మన ప్రాంత ప్రజలకు ఆనంద దాయకమని అన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన...

# రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**కడప బ్యూరో మే 24సూర్య న్యూస్** వైయస్సార్ కడపజిల్లా రాయచోటి టు కడప జాతీయ రహదారిపై గువ్వలచెరువు ఘాటు రెండవ మలుపు వద్ద శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పై తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపజిల్లా బద్వేలు మండలం చింతపుత్తాయపల్లెకు చెందిన ఒకే కుటుంబం లో ముగ్గురు మహిళలు, ఒక పురుషుడు, ఒక చిన్నారి మృతిచెందడం హృదయ విదారకమని అన్నారు.ఈ విషాద ఘటన శోకసంద్రంలో మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ తెలియజేస్తోందని ఆయన అన్నారు.







## చేయి చేయి కలుపుదాం క్రైస్తవులపై

# దాడులను అరికడదాం

**రేపు ఏ.పి.డి అండ్ సి.ఆర్.పి ఫోర్స్ సంయుక్త కార్యాచరణ**

**పులివెందులలో క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమావేశం**

**పులివెందుల టౌన్ మే 24 సూర్య న్యూస్:** చేయి చేయి కలుపుదాం క్రైస్తవులపై దాడులను అరికడదాం అంటూ అలియన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ (ఏ.పి.డి) మరియు క్రైస్తవ



హక్కుల పరిరక్షణ దళం (సి.ఆర్.పి ఫోర్స్) క్రైస్తవుల పై దాడులను అరికట్టేం దుకు సంయుక్త కార్యా చరణ రూపొందించే దిశగా సోమవారం పులివెందుల పట్టణం లోని చెన్నారెడ్డి కాలనీ లో గల యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు అలియన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ అధ్యక్షులు ఆర్.ప్రశాంత్ తెలిపారు. నేడు సమాజంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టి క్రైస్తవుల హక్కులను కాపాడమే ఈ సమావేశము యొక్క ముఖ్య ఉద్దేశమని ఇకపోతే ఎవరి దైవాన్ని వారు ఆరాధించుకుందాం. ఇతర మతాలను గౌరవిద్దాం.పరమత దూషణలను ఆపుదామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త కోలాప్రసాద్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

## టిడిపి మండల కన్వీనర్ పదవి బోయ వాల్మీకుల కు కేటాయించాలి

**హొళగుంద మే24 సూర్య న్యూస్:** మండల టిడిపి కన్వీనర్ పదవి బోయ వాల్మీకులకు కేటాయించాలంటూ బోయ వాల్మీకుల కులస్తులు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా హొళగుంద మండల కేంద్రంలో బోయ వాల్మీకుల యువ నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా బోయ వాల్మీకులు కులస్తులే అధిక సంఖ్యలో ఉన్నారు కాబట్టి బోయ వాల్మీకులకు పదవిని కేటాయిస్తే పార్టీ అధిష్టానం బోయ వాల్మీకులకు తగిన గుర్తింపు ఇచ్చినట్టు ఉంటుంది.కాబట్టి అధిష్టానం ఆలోచించి బోయ వాల్మీకులకు మండల టిడిపి కన్వీనర్ పదవిని కట్టబెట్టాలని వారు అధిష్టానాన్ని కోరారు. ఎందుకంటే పార్టీ అధికారంలో లేనప్పుడు ప్రతిపక్ష నాయకులు బోయ వాల్మీకులను ఎంత ఇబ్బంది పెట్టినా కూడా పార్టీలు మారకుండా పసుపు జెండానే మోస్తూ వాళ్ళు నిరంతరం తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డారు.మరో పార్టీలోకి వెళ్లలేదు కాబట్టి బోయ వాల్మీకులను అన్ని రకాలుగా కూటమి ప్రభుత్వం ఆదుకొని రాష్ట్రంలో ఏ కులవృత్తి లేని బోయ వాల్మీకులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని వారు అధిష్టానాన్ని కోరారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏ పిలుపు ఇచ్చిన తూచా తప్పకుండా పార్టీ ఆదేశాల మేరకు నిరంతరం పార్టీ తమ జీవితమంటూ కట్టుబడి పార్టీ కోసం పనిచేసిన ఎందరో టిడిపి కార్యకర్తలు ఉన్నారు. కాబట్టి మరొక్కసారి బోయ వాల్మీకులకు టిడిపి మండల కన్వీనర్ పదవి కేటాయించాలని మరోసారి అధిష్టానాన్ని విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బిజీ పంపాపతి గజ్జహల్లి సర్పంచ్ తనయుడు గిరిమల్లప్ప పంపాపతి టిడిపి యువ నాయకులు పెద్దహ్యాట బి.కె.వీరేశ్ రాము హెచ్.మల్లికార్జున దిడ్డి తిక్క స్వామి టిఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి మల్లికార్జున రారాయి సిద్దు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ డీఎస్సీ నిర్వహించడం హర్షనీయం

**రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏపీ మస్తాన్**


**గుంతకల్లు మే 24 సూర్య న్యూస్ :** ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ పరీక్షను గుంతకల్లు పట్టణం శ్రీశైల భ్రమరాంబ డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మస్తాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ మస్తాన్ మాట్లాడుతూ ఎస్.ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహించడం చాలా గొప్ప విషయమని మెగా డీఎస్సీ 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ ఉద్యోగాలను నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా నిరుద్యోగుల పాలిట వరంలా మారింది. దీనికి అనుసంధానంగా గుంతకల్లు పట్టణం నందు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి రాయల్ రంగ ఈ మోడల్ డీఎస్సీని ఏర్పాటు చేసి అభ్యర్థుల్లో ఒక ధైర్యాన్ని నింపడం కోసం ఆయన చేసిన కృషి అలాగే మొదటిసారి డీఎస్సీ పరీక్షను ఎదుర్కొనేవారు ఈ మోడల్ డీఎస్సీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ మోడల్ డీఎస్సీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎస్సార్ ఎడ్యుకేషన్ సంస్థ కార్యదర్శి రాయల్ రంగ మాట్లాడుతూ నిరుద్యోగుల పాలిట వరమైన డీఎస్సీ అభ్యర్థుల్లో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా మోడల్ డీఎస్సీని నిర్వహించడానికి ఎంతో శ్రమించామని గుంతకల్లు పట్టణంలోని శ్రీశైలం భ్రమరాంబ డిగ్రీ కాలేజ్ నందు ఏర్పాటు చేశామని ఈ మోడల్ డీఎస్సీ నందు పాల్గొని జయప్రదం చేసినందుకు మరి ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మస్తాన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.





## సీఎం చిత్రపటానికి రేషన్ డీలర్ల పాలాభిషేకం

**జగ్గయ్యపేట మే24 సూర్య న్యూస్:** రేషన్ పంపిణీ విధానాన్ని మరల రేషన్ షాపుల ద్వారా ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకున్న విధానాన్ని స్వాగతిస్తూ జగ్గయ్యపేట నియోజకవర్గ డీలర్లు పట్టణంలోని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,శాసనసభ్యులుశ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ,జగ్గయ్యపేట నియోజకవర్గ రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.




# హద్దు మీరుతున్న..నకిలీ ఆర్ఎంపీ వైద్యులు...?

**ప్రథమ చికిత్స పేరుతో విచ్చలవిడిగా క్లినిక్ లు..!**

**పట్టణంలో వార్డు కు ఒక శంకర్ దాదాలుగా మారి...వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు..!...నిర్లక్ష్య ధోరణిలో జిల్లా సంబంధిత అధికారులు..!**


**నంద్యాల మే 24 సూర్య న్యూస్:** పట్టణంలో చిన్న అనారోగ్య సమస్య వచ్చినా మధ్యతరగతి ప్రజలకు ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపీ దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే నంద్యాల ఆర్ఎంపీ నకిలీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుందగా కొన్నిసార్లు రోగుల స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యమే. స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను పెద్ద కార్పొరేట్ హాస్పిటలకు వ్యాప్తంగా ఆర్ఎంపీలు రెఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. అంతటితో ఆగని కొందరు ఆర్ఎంపీలు అర్హత లేకున్న ప్రిస్క్రిప్షన్ రాయడంతో పాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను ఇస్తున్నారు. ఆర్ఎంపీ ల దగ్గరికి వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్ఎ ఎంపి లు పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్న ప్రజలు..

**తనిఖీలు శూన్యం ఆర్ఎంపీల ఇష్టారాజ్యం:–** ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. నంద్యాల పట్టణ వ్యాప్తంగా ఆర్ఎంపిలు క్లినిక్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్ కు అనుబంధంగా నంద్యాలలో విచ్చలవిడిగా మెడికల్ షాప్స్ కూడా నిర్వహిస్తున్నారు విచ్చలవిడిగా




**యాంటీబయోటిక్స్ వినియోగం:–** కొందరం అర్ఎంపీ డాక్టర్లు యాంటీ బయోటిక్షై పాటుఅవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్ఎ ఎంపి లు పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**ప్రైవేట్ హాస్పిటల్స్ కమిషన్ దందాలు:–** పట్టణంలోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులతో పాటుగా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్స్, పాథాలజీ ల్యాబ్స్ కుమ్మక్కు అయిన ఆర్ ఎంపీలు కమిషన్ దందాలకు తెర లేపారు.ప్రథమ చికిత్సకై వచ్చిన వారికి లేని రోగాలను అంటగట్టి ప్రైవేట్ ఆస్పత్రుల పాలు చేస్తున్నారు.రోగం చిన్నదే అయినా భయాన్ని పెద్దగా చూపి లక్షల్లో గుంజుతున్నారు. ఒక్కో పేషంట్ను రెఫర్ చేస్తే రోగాన్ని




బట్టి 40% నుండి 60%శాతం కమిషన్ నకిలీ ఆర్ఎంపీలకు ఇస్తూ మరికొందరు పేషెంట్లను తీసుకువచ్చే విధంగా యాజమాన్యాలు ప్రోత్సహిస్తున్నాయి.

**కఠిన చర్యలు అవసరం:–** ప్రథమ చికిత్స మునుగులో అర్హతకు మించిన వైద్యం చేస్తూ యాంటీబయాటిక్స్ స్టెరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్ఎంపీల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు కూడా. వినిపిస్తున్నాయి. ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు రైడ్స్ చేస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఆఫీసర్లు ఇలాంటి నకిలీ శంకర్ దాదా పై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

సూర్య

ఆదివారం 25 మే, 2025

## మల విసర్జన రహిత గ్రామాలుగా
# తీర్చిదిద్దండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 24 సూర్య న్యూస్:** జిల్లాలో మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి జరపాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత



అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మలవిసర్జన రహిత గ్రామాలు, పారిశుద్ధ్యం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ శివారెడ్డి, డిపిఆర్పి కోఆర్డినేటర్ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఓడిఎఫ్ ప్లస్ కింద చేపట్టి పెండింగ్లో ఉన్న 62 గ్రామాలను మల్ల విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేయించి వాటి వినియోగానికి చర్యలు తీసుకునేలా ఈఓఆర్డిలు, ఎంపిడిఓలకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రతి కుటుంబం నిర్మించుకున్న మరుగుదొడ్డిని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేట్ చేసిన తాగునీటి సరఫరా, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై సమీక్షించి ఎప్పటికప్పుడు పిఆర్ వన్ యాప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు గ్రామాల్లో ఉన్న చెత్తకుప్పలను పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత ఇంకుడు గుంతలు, ప్రభుత్వ/ప్రైవేటు సంస్థల ఆవరణలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలతో పాటు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల వివరాలు సేకరించడంతో పాటు వాటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెల మూడో శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అన్ని వ్యాధుల వ్యాప్తికి పరిసరాల అపరిశుభ్రత కారణమని వీటి నివారణకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ముమ్మర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను
# త్వరితగతిన పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మే 24సూర్య న్యూస్:** జిల్లాలో చేపడుతున్న రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్





బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రైల్వే అండర్ బ్రిడ్జి/రైల్వే ఓవర్ బ్రిడ్జి, తదితర రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతి పై కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మూడు రెవెన్యూ డివిజన్లలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పురోగతి గురించి సబ్ కలెక్టర్, ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు..ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి రైల్వే బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు, కలెక్టర్ కార్యాలయం అధికారులు, రైల్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ల్యాండ్ అక్విజిషన్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు , లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ల అంశంపై వెంటనే చర్యలు తీసుకొని పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ ఆదోని డివిజన్లో మూడు రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పురోగతిలో ఉందని కలెక్టర్ వివరించారు.కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ మాట్లాడుతూ కర్నూలు డివిజన్లో 12 గ్రామాలలో రైల్వే లైన్ డబల్ ట్రాక్, రోడ్డు అండర్ బ్రిడ్జి ల నిర్మాణాల భూసేకరణ పురోగతి గురించి వివరించారు. పత్తికొండ ఆర్ డి ఓ భరత్ నాయక్ మాట్లాడుతూ..పత్తికొండ డివిజన్లో జరుగుతున్న రెండు ప్రాజెక్టులకు సంబంధించి డబల్ ట్రాక్ కొరకు జరుగుతున్న పనికి ల్యాండ్ ఆక్విజిషన్ పూర్తి అయిందని, మరో ప్రాజక్టు కు సంబంధించి అవార్డు స్టేజ్ వరకు వచ్చిందని వివరించారు. సమావేశంలో డి ఆర్ ఓ వెంకటనారాయణమ్మ , ఆర్ అండ్ బి ఎస్సీ మహేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు,రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దుర్గారావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**55 మంది ప్రయాణికులు సురక్షితం**

**భద్రాచలం వయా కాకినాడ బస్సు ప్రమాదం**

**రాజమండ్రి/రంపచోడవరం మే 24 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని సీతపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సు చెట్టును ఢీకొన్న ఘటనలో ఓ అద్భుతం



చోటు చేసుకుంది. భద్రాచలం నుంచి కాకినాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు, ఇసుక లారీని తప్పించబోయి అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 55 మంది ప్రయాణికులు ఉండగా, వారు అందరూ సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ సమయస్ఫూర్తితో పెద్ద ప్రమాదం తప్పినట్టు అధికారులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రంపచోడవరం ఎస్సై వెంకట్రావు పరిశీలన చేశారు. ప్రమాదానికి గురైన బస్సు కాకినాడ డిపోకు చెందినదని అధికారులు తెలిపారు.

# మాస్టర్ ట్రైనర్స్ కి రెండు రోజులు ఓరియంటేషన్ ట్రైనింగ్

## 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కి ఓరియంటేషన్ ట్రైనింగ్ : జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య

**కర్నూలు మే 24సూర్య న్యూస్:**








మండల స్థాయిలో యోగా ట్రైనర్స్ కి ట్రైనింగ్ ఇచ్చేందుకు 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కి ఓరియంటేషన్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య తెలియజేశారు. శనివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర -2025, యోగ సాధన మరియు అవగాహన మాసోత్సవం సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ కి ఓరియంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పాల్గొన్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు రెండు కోట్ల మంది యోగ నేర్చుకొని కార్యక్రమంలో పాల్గొనే విధంగా చైతన్యవంతులు చేయడం కొరకు యోగ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.జిల్లాలోని మండల స్థాయి లోని ట్రైనర్స్ కు ట్రైనింగ్ ఇచ్చేందుకు గాను ఇండోర్ స్టేడియం, అవుట్ డోర్ స్టేడియం నందు 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కు రెండు రోజులపాటు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం శనివారం ఉదయం మురళీ దేశాయ్ నేషనల్ యూనిస్టిట్యూట్ ఆఫ్ యోగ వారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణను ఇచ్చారు. అనంతరం నైపుణ్యము కలిగిన యోగా గురువుల ద్వార మాస్టర్ ట్రైనర్స్ కు శనివారము మరియు ఆదివారం రెండు రోజులు 5 సెషన్ ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నగరంలోని అవుట్ డోర్ స్టేడియం నందు మాస్టర్ ట్రైనర్స్ కు ఇండోర్ స్టేడియం నందు మహిళా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మాస్టర్ ట్రైనర్స్ రెండు రోజుల్లో పూర్తిగా యోగా నేర్చుకుని మండల స్థాయిలో గుర్తింపు పొందిన ట్రైనర్స్ కు ఈనెల 27వ తారీకు నుండి 31 వ తారీకు వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ అందరూ యోగాలోని ప్రాణాయణము, యోగా ఆసనాలు చేసేటప్పుడు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు, ప్రెగ్నెన్సీ ఉన్నవారు ఎలాంటి ఆసనాలు వేయవచ్చును, ఎలాంటి ఆసనాలు వేయకూడదు అనే విషయాలను, ఏ ఆసనం వేస్తే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి, అనే విషయాలన్నింటి ని అవగాహన చేసుకుని యోగ నేర్చుకోవాలని అన్నారు, మాస్టర్ ట్రైనర్స్ పదివేల మందికి శిక్షణ ఇచ్చినట్లయితే ఆ పదివేల మంది పదిలక్షల మందికి శిక్షణ ఇస్తారు అని, యోగ క్యాంపియన్ ముందుకు తీసుకొని వెళ్లవలసిన బాధ్యత కూడా మాస్టర్ ట్రైనర్స్ పై ఉందన్నారు, ప్రజలందరూ యోగా నేర్చుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పా, సేట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డి ఎస్ డి ఓ భూపతి రావు, డిఏఓ శ్రీనివాసులు,రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, యోగాచార్యులు ప్రసాద్, మెడికల్ ఆఫీసర్స్ తదితరులు ఉన్నారు.

## చౌక ధర దుఖణలలో ఇ పాస్ మిషన్
# సక్రమంగా నిర్వహించాలి

**చౌక ధర దుఖణం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**

**కర్నూలు మే 24సూర్య న్యూస్:** చౌక ధర దుఖణలలో ఇ పాస్ మిషిన్లు సక్రమంగా నిర్వహించాలని చౌక ధర దుఖణల డీలర్లను జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఆదేశించారు. శనివారం కర్నూలు





రూరల్ మండలంలోని జి. సింగవరం గ్రామం 14 వ చౌక ధర దుఖణం ను జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు, అనంతరం కార్డుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు జి.సింగవరం గ్రామంలోని 14 వ చౌక ధర దుఖణం ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని, షాపులో ఉన్న, బియ్యము, చక్కెర, ఇతర రేషన్ ల స్టాక్ ను పరిశీలించడం జరిగిందన్నారు, అనంతరం ముగ్గురు కార్డుదారుతో మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుచున్నదా? బియ్యం నాణ్యతతో ఉన్నాయా? డీలర్లు అదనంగా ఏమైనా డబ్బు వసూలు చేస్తున్నారా? డీలర్ షాపు ను నిర్దేశిత సమయానికి తెరుస్తున్నారా? అని జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. కార్డుదారులు మాట్లాడుతూ బియ్యం నాణ్యతతో ఉన్నాయని, రేషన్ షాపు నిర్ణీత వేళల్లో తెరుస్తున్నారని జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు. జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ షాపుల వద్దనే రేషన్ తీసుకోవాలని, రేషన్ షాపులు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు తప్పనిసరిగా తెరిచి ఉంచాలని, రేషన్ షాప్ డీలర్లను ఆదేశించారు. షాప్ డీలర్ల అందరూ షాప్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ రూరల్ తహసిల్దార్ రమేష్ బాబు, వీఆర్వో రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యానందరావుకు...
# కృతజ్ఞతలు తెలిపిన రేషన్ డీలర్లు

**కొత్తపేట మే 24సూర్య న్యూస్:** బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలలో భాగంగా రేషన్ వాహనాల రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా పలువురు




రేషన్ డీలర్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.గత ప్రభుత్వంలో ఇంటింటికీ రేషన్ పంపిణీ అని చెప్పి రేషన్ వాహనాలు ఏర్పాటు చేసినా అవి ఏదో ఒక ఏరియాలో ఉండి మాత్రమే రేషన్ ఇచ్చేవారని లబ్ధిదారులు వాహనం వద్దకు వెళ్లి సరుకులు తీసుకోవాల్సి వచ్చేదని వారు చెప్పారు.వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక కూలి పనులు చేసుకునే వారు పని మానుకుని వేచి చూస్తూ ఉండేవారని గుర్తు చేసుకున్నారు. అదీకాక రేషన్ వాహనాల వల్ల ప్రభుత్వానికి అధిక ఖర్చు తప్ప ప్రయోజనం పెద్దగా లేదన్నారు.ఈ వాహనాలు రాక మునుపు రేషన్ డీలర్ల వద్ద ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో తెచ్చుకునే వెసులుబాటు ఉండేదన్నారు.అధిక శాతం ప్రజలు రేషన్ దుకాణాల వద్దే సరుకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు.రేషన్ డీలర్లకు పూర్వ వైభవం తెచ్చిన కూటమి ప్రభుత్వానికి పలువురు రేషన్ డీలర్లు ఎమ్మెల్యే సత్యానందరావు ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే
# రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీ.జీ. భరత్**

**కర్నూలు మే 24సూర్య న్యూస్:** ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,







ఇందులో భాగంగా కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పేర్కొన్నారు.శనివారం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామం బాల సాయిబాబా స్కూల్ పక్కన ఉన్న ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్, విజయవాడ ఎంపీ మరియు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రౌండ్ విస్తీర్ణం ఎంత ఉంది,లెవెలింగ్ పనులు, ఫెన్సింగ్ పనుల పురోగతి గురించిమంత్రి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు..మంచి ఆర్కిటెక్ట్ తో, అవసరమైన సౌకర్యాలతో, మంచి డిజైన్ లతో స్టేడియంను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏ సి ఏ ప్రతినిధులకు సూచించారు.విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రౌండ్ ప్రణాళిక ను జూన్ 7 వ తేది నాటికి రూపొందించాలన్నారు...అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభించి, త్వరితగతిన గ్రౌండ్ నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ గ్రౌండ్ ను రోవర్ తో సర్వే చేయించి నివేదికను రేపటి లోపు ఇవ్వాలని కలెక్టర్ కర్నూలు మండలం తహశీల్దారు ను ఆదేశించారు.అనంతరం మంత్రి, కలెక్టర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించారు.. ట్యాంక్ ఎదురుగా ఉన్న భూమిని ఆక్రమణకు గురి కాకుండా చూసుకోవాలని మంత్రి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఆ భూమిని ఎకో పార్క్ లా అభివృద్ధి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండుమూడి శ్రీనివాస్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూల్ ఆర్డీవో సందీప్, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్ బాబు, కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## భయపెట్టాలని ఉరేసుకున్నాడు...
# చావుతో పోరాటం చేస్తున్నాడు

చౌడేపల్లి మే 24 సూర్య న్యూస్ : మండలంలోని ఆమినిగుంట యస్సి కాలనీ కి చెందిన లెట్ సుబ్రమణ్యం కుమారుడు శేఖర్(25)కుటుంబ కలహాల నేపథ్యం లో పూటుగా మద్యం సేవించి ఇంట్లో వాళ్ళను బెదిరించ దానికి ఉరేసుకోవాలని ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఇంట్లో ప్రేలాడుతున్న శేఖర్ ను చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చారు.అక్కడ ప్రథమ చికిత్స చేసిన డాక్టర్ పవన్ కుమార్ మెరుగైన చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించాలని కుటుంబం సభ్యులకు తెలియజేశారు. ఐతే శేఖర్ పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు.శేఖర్ ను సోమాలి 108 వాహనం లో చంద్రశేఖర్,ప్రసన్నమదనపల్లి ఆసుపత్రికి తరలించారు.



## ఎఫ్‌సిఐ-రాష్ట్ర స్థాయి సలహా కమిటీ ఎస్ఎల్‌సిసికి
# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సభ్యుడిగా వికాష్ నియామకం

కాకినాడ బ్యూరో మే 24సూర్య న్యూస్ : జిల్లా కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, యువ సామాజిక కార్యకర్త అయిన మద్దా వికాష్ ను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎఫ్ సి ఐ- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సలహా కమిటీ ఎస్ ఎల్ సి సి సభ్యుడిగా కేంద్ర ప్రభుత్వం అధికారకంగా నియమించింది. ఈ బాధ్యతను కేంద్ర వినియోగ దారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. సామాజిక సేవపట్ల నిబద్ధత, యువతలో చైతన్యం, ప్రజల్లో అవగాహన కలిగించడంలో వికాష్ ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలు ఈ పదవికి అర్హతను చాటాయి. ఈ సందర్భంగా వికాష్ మాట్లాడుతూ తనకు సహకరించినవాసంశెట్టి సుభాష్ కార్మిక, ఫ్యాక్టరీలు మరియు బాయిలర్ల శాఖ మంత్రి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ లోక్‌సభ సభ్యులు, డా. చప్పిడి వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం ఎస్ ఎల్ సి సి సభ్యుడిగా తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటానని ధాన్యాల సేకరణ నాణ్యత నియంత్రణలో పారదర్శకత కోసం కృషి చేస్తానని ఫిర్యాదులపై వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని నిల్వ నష్టాలను తగ్గించి ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తానని వికాష్ స్పష్టం చేశారు. ఎస్ ఎల్ సి సి కేంద్రం-రాష్ట్రాల మధ్య సమన్వయానికి వినియోగదారుల సమస్యల పరిష్కారానికి మరియు పౌరుల సంక్షేమానికి మార్గదర్శక వేదికగా నిలుస్తోందని తెలియజేసారు.



# లబోదిబో మంటున్న టమాటా రైతులు



చౌడేపల్లి మే 24 సూర్య న్యూస్ : మండలం లోని శెట్టి పేట లో టమోటా రైతులు లబోదిబో మంటున్నారు సరైన గిట్టుబాటు ధర లేక శెట్టిపేట పంచాయితీ శెట్టి పేట గ్రామంలో టమోటా రైతులగిట్టు బాటు ధర లేక లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం దీన్ని దృష్టిలో పెట్టుకొని సరైన గిట్టుబాటు ధర రైతుకు అందించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామని రైతే రాజన్నారు, రైతు కష్టాల్లో ఉన్నప్పుడు రైతు ను ఆదుకుంటారని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

## ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని వచ్చిన
# జవానుకు సన్మానం

మహబూబాబాద్ మే 24 సూర్య న్యూస్: జిల్లా లో బయ్యారం మండల కేంద్రానికి చెందిన షేక్ ఖాసిం,యాకుబ్ బీ దంపతుల కుమారుడు షేక్ అజహర్ ఆర్మీ లో ఉద్యోగంలో చేస్తు ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని తన స్వగ్రామంకు వచ్చాడు.విషయం తెలుసు కున్న పిఆర్ టియు మండల అధ్యక్షులు మోహన్ నాయక్,ఎమ్ఈఓ దేవేంద్ర చారి ఆధ్వర్యంలో బయ్యారం బాలుర ఉన్నత పాఠశాలలో షేక్. అజహర్ ఘనంగా సన్మానించారు.జవాన్ గురించి, ఆయన కుటుంబ యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జవాన్ అజహర్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొనడం బయ్యారం బిడ్డగా మహబూబాబాద్ జిల్లా వాసిగా చాలా గర్వంగా ఉందన్నారు.ఈ కార్య క్రమంలో రవి, రామారావు, భాస్కర్, రమేష్, కిరణ్ సింగ్, శ్రీరామ్,భాస్కర్ చారి,సాదిక్ పాషా,వసంత కుమారి, తారాబాయి, సరస్వతి, శ్రీలత,అరుణ, సంధ్యారాణి, విజయశాంతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.





## బాయ్స్ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన

మహబూబాబాద్ మే 24 సూర్య న్యూస్: ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కృషితో బయ్యారం సింగల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సహకారంతో రెండు కోట్ల నలభై రెండు లక్షల నిధులతో గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో బాయ్స్ హాస్టల్ మంజూరైనది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రదీప్ నాయక్ గారి ఆధ్వర్యంలో స్థానిక జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతన హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అతి త్వరలోనే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో శంకుస్థాపన చేపించి నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి, గ్రామ అధ్యక్షులు కారు బోయిన రాములు, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, ధనసరి వీరభద్రం, పుల్లూరి బాలరాజు, గట్టు శ్రీను, బుర్ర దుర్గారావు, కడియాల వెంకట రామయ్య, బొమ్మ కంటి రాంబాబు, అన్నపూర్ణ, దేవిని రాంబాబు, పసుపులేటి సతీష్,భూక్యా బాలకృష్ణ, ఉస్మాల రామయ్య, దార రఘుపతి, భూక్యా సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

మిడుతూరు మే 24:సూర్య న్యూస్: శ్రీరాముని దివ్యమైన గుణాలను విని, గానంచేసిన సకల జీవులకు సద్గతి ప్రాప్తిస్తుందని, రామకథను ఎన్ని సార్లువిన్నా, ఎన్నిసార్లు చదివినా ఇంకా తెలుసుకోవాలనే కాంక్ష కలుగుదానికి శ్రీరాముడిలో ఉన్న ధర్మనిష్టనే కారణమని తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చనలు నిర్వహించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై తెలుగు కల్లం సాహితీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి చేసిన సంగీతోపన్యాసాలు భక్తులను పరవసింపచేశాయి. ఈ



కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు తేజేశ్వరరెడ్డి, రామేశ్వరరెడ్డి, పూజారి మహేశ్, వెంకటేశ్వర్లు, ఎల్ నాగన్న, బాబు, శ్రీనివాసులు, నాగార్జునతోపాటు పెద్ద సంఖ్యలో



భక్తులు పాల్గొన్నారు.

# మా 20 శాతం మాకు కావాలి..!

ఎన్టీఆర్ బ్యూరో మే 24సూర్య న్యూస్ జిల్లా లోని వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో ఉన్న లక్ష్మి గణేష్ మద్యం దుకాణం ప్రభుత్వం నుంచి రావాల్సిన 20 శాతం లాభం కోసం పోరాటం. ప్రభుత్వం నుంచి 20 శాతం లాభం వచ్చే వరకు మా లక్ష్మి గణేష్ మద్యం దుకాణం నుంచి అక్రమంగా బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తాము.ప్రభుత్వం నుంచి 20 శాతం లాభం వచ్చే వరకు మా లక్ష్మీ గణేష్ మద్యం దుకాణం వద్ద మద్యం తాగటానికి పర్మిషన్ ఇస్తాము.మా లక్ష్మి గణేష్ మద్యం దూకాణం వద్ద మేమే గ్లాసు లు ,వాటర్ బాటిల్ లు ,మద్యం తాగటానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు మేము అందిస్తాము అంటున్న లక్ష్మి గణేష్ యాజమాన్యం.మమ్మల్ని ఏ అధికారులు ఏమి చేయలేరు శా%మా మద్యం దుకాణం వైపు చూసే అధికారులు 20 శాతం ఇచ్చి ,రావచ్చు అంటున్న లక్ష్మి గణేష్ మద్యం దుకాణం యాజమాన్యం ఎక్సైజ్ ఉన్నతాధికారులు కూడా చూసి చూడనట్లు వెళు _న్నారంటున్న ప్రజలు ఆరోపిస్తున్నారు.






# యోగాతో మానసిక ప్రశాంతత

నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

కర్నూలు మే 24సూర్య న్యూస్: నేటి యాంత్రిక యుగంలో యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు.శనివారం యోగా మాసోత్సవం భాగంగా ఖానా-ఖజానా వద్ద 'స్ట్రీట్ యోగా' కార్యక్రమాన్ని నగరపాలక కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని, అందరూ ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ 'యోగా' పట్ల నేడు ప్రపంచం ఆసక్తి చూపుతుందని పేర్కొన్నారు. యోగా ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటారని, కాబట్టి నగర ప్రజలందరూ యోగాను రోజువారి దినచర్యలో అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఖానా-ఖజానా వద్ద నగరపాలక అధ్వర్యంలో వచ్చే నెల 21 వరకు ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుండి 7 వరకు యోగా ఆసనాలపై శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్, యోగ శిక్షకులు అక్షర, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.





# ప్రచారం సరే... ఆచరణ ఎక్కడ...!




పెదన మే 24సూర్య న్యూస్: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనసంచారం ఉన్నచోట దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే నియోజకవర్గం లోని పెదన పట్నంలో బంగ్లా స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్ర%శీ% కేవలం ప్రకటనకే పరిమితమైంది. కనీసం మట్టి కుండలోని నీటిని పెట్టి ప్రజలకు త్రాగునీరు అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది.ఎంతో ఆశతో దాహార్తిని తీర్చుకునేందుకు వచ్చిన ప్రజలు త్రాగేందుకు మంచినీరు లేకపోవడంతో తీవ్ర నిరాశతో వెను తిరుగుతున్నారు ప్రస్తుత ప్రభుత్వ పనితీరుకు ఇదే నిలువుటద్దం అంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

## పశుసంవర్ధక శాఖ అధికారులతో
# సమీక్ష సమావేశం

ఎన్టీఆర్ బ్యూరో మే 24సూర్యన్యూస్ జిల్లా లోని నందిగామ లో గల పశు సంవర్ధక శాఖ నందిగామ డివిజన్ ఉపసంచాలకులు వారి కార్యాలయం లో డిడి .డాక్టర్. మోసెస్ వెస్లీ వారి ఆధ్వర్యం లో శుక్రవారం జెడి.డాక్ట ర్. టి. హనుమం తరావు డివిజన్ పరిధిలో గల పశుసంవర్ధక శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. టి హనుమంతరావు మాట్లాడుతూ పశు వైద్యాధికా రులంతా నిర్దేశించబడిన సమయానికి తమ లక్ష్యాలను చేరుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. పాడి రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న పశువుల దాన, పశు వైద్యాధికారులకు తమకు కేటాయించబడిన లక్ష్యాలకు అనుగుణంగా పశువుల పచ్చి మేత పెంచుకోవడం కోసం సబ్సిడీపై అందజేస్తున్న గడ్డి , జొన్న విత్తనాలు నిర్దేశించబడిన సమయానికి పాడి రైతులకు అందజేయాలని ఆదేశించారు. వికసిత్ భారత్ లో భాగంగా 2025 - 2047 సం,, రానికి పాలు ,గుడ్లు, మాంసం దిగుబడి పెంచే విధంగా పశు వైద్యాధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డీడీ డాక్టర్ మోసెస్ వెస్లీ, ఈఈ..డి.ఎల్.డి.ఎ గన్నవరం డాక్టర్ శ్రీనివాసులు, ఏడి, లు వి.ఎ.ఎస్. లు, ఇ.హా,లు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.










## కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన కల్వర్టును
# ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్

ఎన్టీఆర్ బ్యూరో మే 24సూర్య న్యూస్ : సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



తాతయ్య అన్నారు.ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో శనివారం పెనుగంచిప్రోలు నుండి ముండ్లపాడు వెళ్ళు రోడ్డులో కల్వర్టు దెబ్బతిని ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకురాగా వారు ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే తాతయ్య కోటి రూపాయల నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేశారు.రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ఈరోజు ప్రారంభించారు. వెంటనే స్పందించి సకాలంలో కల్వర్టును పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ.సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గతంలో గ్రామాలు, పట్టణాల్లోని రోడ్లన్నీ గుంతలు మయంగా తయారయ్యాయి అని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రవ్యా ప్తంగా ఉన్న రోడ్లన్నీటిని నూతనంగా నిర్మిస్తూ వస్తున్నామన్నారు.రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎక్కువగా అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్య భవిష్యత్తుకు...
# పున ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక మే 24 సూర్య న్యూస్ : విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తే వారి భవిష్యత్తుకు పునాదులు గట్టిగా ఉంటాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని కస్తూర్బా బాలిక విద్యాలయం లో పినపాక, కరకగూడెం మండలాల్లోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఐదు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు రోజైన శనివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన శిక్షణలో నేర్చుకున్న పలు అంశాలపై ప్రశ్నించి ఉపాధ్యాయులు ఇచ్చిన జవాబులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. ఇందులో భాగంగానే 2024 డీఎస్సీ లో సుమారు 11,000 మంది ఉపాధ్యాయులను నియమించుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు



బదిలీలు ప్రమోషన్ల ప్రక్రియ కూడా పూర్తి చేసామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఐదు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు గట్టి పునాది వేయాలన్నారు. ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చన్నారు.



అనంతరం ఎమ్మెల్యేను విద్యాశాఖ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పినపాక, కరకగూడెం ఎంఈఓ లు కొమరం నాగయ్య, జి. మంజుల, రిసోర్స్ పర్సన్లు, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### కడపలో జరిగే మహానాడు పై
# మంత్రులు సమీక్ష..

**రికార్డు స్థాయిలో అభిమానులు తరలి వస్తారని వెల్లడి**

**నెల్లూరు మే 24 సూర్య న్యూస్** కడపలో ఈనెల 27 నుంచి జరిగే మహానాడుకు జిల్లా నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు వస్తున్నారని.. అందుకు సంబంధించిన అన్ని



ఏర్పాట్లను పక్కాగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ వెల్లడించారు. మంత్రి నారాయణ నివాసంలో ఆనం రామనారాయణ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను వారిద్దరు చర్చించుకున్నారు. రాష్ట్ర మహానాడుకు జిల్లా నుంచి 50 వేల మంది తరలి వస్తారని అంచనా వేశారు. అందుకు సంబంధించిన రవాణా సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.. అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను సైతం అద్దెకు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. మహానాడుకు వచ్చే నేతలు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు నిర్వహిస్తున్నారని.. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి, టిడిపి నేత బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూములు వద్ద హెచ్చరిక బోర్డులను
# ఏర్పాటు చేయాలి

**- కార్డ్స్ సంస్థ అధ్యక్షురాలు**

**చౌడేపల్లి మే 24 సూర్య న్యూస్:** మండలం లోని 19 గ్రామ పంచాయతీ లలో ప్రభుత్వ భూములు ,పశువులు మేత బీళ్ళు,పసలమందలు,గుట్టలు,చెరువులు కొందరు కబ్జా



చేస్తున్నారని సెంటర్ ఫర్ ఆక్ష్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు గతం లో తాహాశిల్దార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఐతే ఆతర్వాత తాహశిల్దార్ వారు కొన్ని గ్రామాల్లో దండోరా ప్రభుత్వ భూములు గాని,పసలమందలు గాని,గుట్టలు గాని, చెరువులు గాని ఆక్రమణ చేయకూడదని,అలా ఎవరైనా ఆక్రమించుకోవుంటే స్వచ్ఛందముగా వదిలి పెట్టాలని దండోరా వేయించారు.ఐతే కొందరు గ్రామ రెవిన్యూ అధికారులు దండోరా వేయించారు,మరి కొందరు దండోరా వేయడం మరిచారు.ఐతే ఇక్కడ దండారో వేయని గ్రామాల్లో రాజకీయ నాయకుల ఒత్తిడిలు ఏమైనా ఉన్నాయా అని పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.కావున అధికారులు చొరవ చూపి వెంటనే సదరు గ్రామాల్లో దండోరా వేయించి,సదరు ప్రభుత్వ స్థలాల్లో బోర్డులను ఏర్పాటుచేయాలని,సదరు సంస్థ అధ్యక్షురాలు ఉత్తరాది గీత తెలియజేశారు.

### విద్యార్థులు మానసికంగా శారీరకంగా
# ఆరోగ్యంగా ఎదగాలి

**: ఐసిడియస్ సిడిపిఓ శాంతి**

**హిందూపురం మే 24 సూర్య న్యూస్:** స్థానిక పట్టణం త్యాగరాజ నగర్ లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో 27 వ సం.రం ఉచిత వేసవి బడి విద్యార్థులకు





శనివారం ఉచిత వేసవిబడి నిర్వాహ కులు కె. సాయికళ కె.మాళప్ప దంపతుల ఆద్వర్యంలో ఆర్ టి సి కాలనీలో వున్న శ్రీ వేంకటేశ్వర మిల్క్ డైరీ యాజమాన్యం కె.అరుణ, సివి నాగరాజు సౌజన్యంతో ఏర్పాటు చేసిన వేసవి బడిలోకిషోర్ బాలికల వికాసంపై అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి హాజరై ప్రసంగించారు. ఆమెతో పాటు సూపర్వైజర్లు జయమ్మ, అనిత, సరస్వతి, మహిళా పోలీసులు విజయభారతి, అనీలా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ 27 సం.రాలుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉచిత వేసవి బడి నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. వేసవిబడి విద్యార్థులు పౌష్టిక హారం తీసుకొని మానసికంగా - శారీరకంగా - ఆరోగ్యంగా ఎదగాలన్నారు. బాల్య వివాహాలు, మహిళలపై అఘాయిత్యాలు, నేరాలను అరికట్టే దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. మహిళలూ, చిన్నారులపై లైంగిక దాడులు, నేరాలు, అఘాయిత్యాలు సంబంధిత కేసుల నమోదు శాతాన్ని ' సున్నా స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని ఐసీడీఎస్ సిడిపిఓ శాంతి కోరారు.తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ విలువలను పెంపొందించేలా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. టీనేజ్ బాలికలపై వారి చుట్టూ ఉన్న వారి ప్రభావం అధికంగా ఉంటుందని ఈ వయస్సు బాలికలకు శారీరక, మానసిక స్థితిపై ఖచ్చితంగా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం క్షేత్ర స్థాయిలో మన దగ్గరలో ఉన్న మహిళా పోలీసు, ఐసీడీఎస్ శాఖకు సంబంధించిన కౌన్సిలర్లు మీ మీ ప్రాంతాలలో కిశోరి బాలికలతో ఒక గ్రూపు తయారుచేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో వాట్సా ప్ గ్రూపును క్రియేట్ చేయాలని సూచించారు. బాలికలతో స్నేహ పూర్వకంగా ఉంటూనే వారి శారీరక, మానసిక స్థితిగతులపై ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు.తదనంతరం హిందూపురం విడి రోడ్డులో వున్న శ్రీ రాఘవేంద్ర టిఫెన్ కార్నర్ యాజమాన్యం ప్రతిమ - ప్రశాంత్ దంపతులు విద్యార్థులకు అన్నదానం చేశారు.అదే విధంగా పెద్ద బి న్యూ మొబైల్ షాపు ముందర అరటి పండ్లు వ్యాపారం చేస్తున్న చిన్నారి మనిహ కౌసర్ తండ్రి మహతాబ్ అరటి పండ్లు, సిడిపిఓ శాంతి మిఠాయిలు, పౌచ్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కె.మాళప్ప,కె.సాయికళ,అంగన్వాడీ కార్యకర్త తసీన,ఉపాద్యాయులు బి. యస్. కుమారి, మమత, శిరి విద్యార్థులు తది తరులు పాల్గోన్నారు.

### మినీ ట్యాంక్ బండ్ పనులకు శంకుస్థాపన చేసిన
# ఎమ్మెల్యే కోరం కనకయ్య

**జెసిపి ఎక్కి ఊరకుంట చెరువులో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**2 కోట్ల 42 లక్షల నిధులతో హాస్టల్ మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

**మహబూబాబాద్ మే 24 సూర్య న్యూస్:** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సహాయ సహకారాలతో 10 రోజుల క్రితం కొత్తపేట- గంధంపల్లి గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా అభివృద్ధిచేయాలనివిన్నవించుకున్నారు.అందులో భాగమే ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా తీర్చిదిద్దేందుకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి శనివారం మినీ ట్యాంక్ బాండ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా జెసిపి ఎక్కి వారి చేతులమీదుగా ఊరకుంట చెరువులో పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామానికి 2 కోట్ల 42 లక్షల నిధులతో హాస్టల్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే భవిష్యత్తులో రామాలయం, హనుమాన్ టెంపుల్ కు నిధులు కేటాయించి అభివృద్ధి






చేయాలని గ్రామస్తులు కోరారు.దానికి వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం గంధంపల్లి కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బోడ సాయి వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,కడియాల వెంకటరామయ్య, గోపాల్ ,కారుబోతుల రాంమ్మూర్తి అన్నపూర్ణ, సురేష్, , శివ, రవి,శీను, రాజు, రామయ్య, దుర్గారావు, పుల్లన్న, పుల్లూరి బాలకృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరిని సన్మానించిన
# ముస్లీం మైనార్టీ నాయకులు

**గోరంట్ల మే 24 సూర్య న్యూస్:** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు నూతనంగా ఏకగ్రీవంగా నియమించిన గుత్తా బాలకృష్ణ చౌదరి కి



గోరంట్ల పట్టణంలోని టీడీపీ కార్యా లయం నందు ముస్లిం మైనార్టీలు ఘనంగా సత్కరించారు, పూల మాలలు వేసి, స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, అమానుల్లా, రఫీక్,ఉస్మాన్ ఖాన్, జహీర్,వాటర్ ప్లాంట్ కలీమ్ భాషా, సద్దామ్, సుభహాన్, దేశ్ ముఖ్ సలీం భాష, సైఫుల్లా,బాబావలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన ఆలయాల పునర్నిర్మాణం

**గోరంట్ల మే 24 సూర్య న్యూస్:** జిల్లా లో వానవోలు రహదారిలోని మల్లెల గుట్టపై గల విజయనగర కాలం నాటి ప్రాచీన ఆలయాలను పునర్ నిర్మించాలన్న విజ్ఞప్తిని



పరిశీలిస్తామని పర్యాటక పురావస్తు సాంస్కృతిక శాఖ కార్యదర్శి శ్రీ అజయ్ జైన్ చెప్పారని చరిత్రకారుడు మైనా స్వామి తెలిపారు. గోరంట్ల మాధవరాయ గుడిలో శనివారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రాచీన ఆలయాలను పునర్నిర్మించి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించినట్టు చెప్పారు.ఆ విషయంపై సానుకూలంగా స్పందించిన కార్యదర్శి పురావస్తు శాఖ అధికారులను క్షేత్ర పర్యటనకు పంపనున్నట్టు చరిత్రకారుడు తెలిపారు.వాస్తవానికి మల్లెల రాతిగుట్టపై రెండు ఆలయాలు విజయనగర శైలిలో నిర్మితమయ్యాయి. ఒక గుడి మాధవ రాయల సన్నిధిగా పిలువ బడుతున్నదన్నారు, రెండు గుడులు విధ్వంసానికి గురయ్యాయన్నారు, వానవోలు మల్లెల రెడ్డి చెరువు కట్ట సమీప గ్రామాల ప్రజలతో కలిసి ఆలయ పరిసరాలను మైనా స్వామి గతంలో పరిశీలించారు, గుడి ముందు ఒక పెద్ద బండపై విజయనగర సామ్రాజ్య ప్రభువు రెండో వెంకటపతి రాయలు సామాన్య శకం 1638లో రాయించిన భూదాన శాసనం ఆలయాల ప్రాశస్త్యాన్ని తెలుపుతున్నదన్నారు, వానవోలు మల్లెల బయనకుంటపల్లి ఆదిమ్ శెట్టిపల్లి తదితర పేర్లు శాసనంలో ఉన్నట్టు మైనా స్వామి వివరించారు.

# మా ఇండ్లలోకి మురుగు నీరు వస్తుంది

**చౌడేపల్లి మే 24 సూర్య న్యూస్:** మండల కేంద్రం లోని పాత బోయకొండ ఆర్చివీధిలో వర్షం నీరు పూర్తిగా ఇండ్లలోనికి వస్తున్నాయి.పాములు కూడా ఇండ్లలోనికి వస్తున్నాయని ఆవీధిలోగల



మహిళలు శనివారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ చౌడేపల్లి చెరువు నుండి వచ్చే రాజు కాలువను ఆక్రమణ దారులు పూడ్చి వేయడంతో వర్షం నీరు, డ్రైనేజీ నీరు ఇండ్లలోకి వస్తున్నాయని,మురుగు నీటితో పాటు పాములు కూడా వస్తున్నాయని,పాములతో సహా జీవనం చేయాల్సివస్తుందని తెలిపారు.ఈ విషయం పైన గతం లో కూడా పంచాయితీ కార్యదర్శి కి వినతి పత్రం ఇచ్చామని,వారు ఏమాత్రం పట్టించుకోలేదని వారు అన్నారు.ఈ సమస్య పై ఉన్నతాధాకారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ :-** సమస్య మా దృష్టికి వచ్చిందని, ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తున్నామని,ఆయన తెలియజేశారు.

### చోరీకి గురైన 22 కాసుల బంగారం ఫిర్యాదు
# అందిన 4 గంటల్లో రికవరీ

**కాకినాడ బ్యూరో మే 24 సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కి కాకినాడ 2వ పట్టణ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలు కాకినాడ 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని విద్యుత్ నగర్ ఎస్ బి ఐ కాలనీలో వి. మణి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు.నిన్న ఉదయం 10.30 గంటల లకు ఇంటికి తాళం వేసి ఆమె విధులకు హాజరై తిరిగి సాయంత్రం 5.30 గంటలకు ఇంటికి రాగా ఇంట్లో బీరువాలో దాచుకున్న 22 కాసుల బంగారు ఆభరణాలు, ఇతర వెండి వస్తువులు చోరికి గురైనట్లు గుర్తించి వెంటనే 2 టౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా టూ టౌన్ సిఐ కేసు నమోదు చేసి వెంటనే సిబ్బంది మరియు క్లూస్ టీమ్ తో నేర స్థలమునకు చేరుకొని క్లూస్ సేకరించి 4 గంటల వ్యవధిలో కేసును చేధించి







ముద్దాయిని పట్టుకొని దొంగిలించిన బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు.అతితక్కువ సమయంలో కేసును చేధించినందుకు ఫిర్యాదుదారురాలు సంతోషంతో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ 2వ పట్టణ సిఐ అప్పలనాయుడు కు ధన్యవాదాలు తెలియజేశారు.

# నగరిగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది చేతివాటం..!

**టెస్టుల పేరుతో మెడికల్ కిట్లను స్వాహా చేస్తున్న వైనం..!**

**పులివెందుల టౌన్ మే 24సూర్య న్యూస్** పట్టణంలోని స్థానిక నగరిగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ లో వైద్య సిబ్బంది చేతి వాటాన్ని ప్రదర్శిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. పేద ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వాలు సమకూరుస్తున్న వైద్య సదుపాయాలను తమ స్వలాభం కోసం కొంతమంది వైద్య సిబ్బంది పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి అర్బన్ హెల్త్ సెంటర్ లో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటుచేసిన మెడికల్ ల్యాబ్ లోని మందులను ఇతరత్రా మెడికల్ కిట్లను స్వాహా చేస్తున్నారు. ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా ఈ ల్యాబ్ లో దాదాపు 62 రకాల మెడికల్ టెస్టులను చేసేందుకు అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చడం జరిగింది. కాకపోతే ఇక్కడ ఉన్న వైద్య సిబ్బంది సామాన్య ప్రజలకు ఈ సదుపాయాన్ని దూరం చేసి తమ జేబులు నింపుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. గతంలో ఎప్పుడో ఆసుపత్రికి వచ్చిన వారి డేటాను తీసుకుని




వారికి పలు రకాల టెస్టులు నిర్వహించినట్లు తెలుపుతూ విలువైన మెడికల్ కిట్లను దారి మళ్లిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. శుక్రవారం పట్టణంలోని ఒక వ్యక్తి చరవాణి కి యూపీహెచ్సీ నగరిగుట్ట ప్లీజ్ డౌన్లోడ్ యువర్ ల్యాబ్ టెస్ట్ రిపోర్ట్ అని ఇంట్లో ఉన్న ఐదు మంది పేర్లతో మెసేజ్ లు రావడంతో కంగారు పడ్డ అతను నగరిగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ కు వెళ్లి ఆరా తీయగా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ పొరపాటుగా మీ నెంబర్ ను ఎంటర్ చేయడంతో మెసేజ్ వచ్చింది దీని వల్ల అయితే మీకే ఇబ్బంది లేదు కదా అని ఎదురు ప్రశ్నించడంతో ఆయన అవాక్కయ్యాడు. రెండు సంవత్సరాల క్రితం తన తల్లికి ఆరోగ్యం సరిలేక హెల్త్ సెంటర్ కు తీసుకువచ్చానని అప్పటినుండి ఇప్పటివరకు మా కుటుంబంలో ఎవరు ఇటువైపు రాలేదని అటువంటిప్పుడు మాకు టెస్టులు ఎలా చేశారని మీరు మెసేజ్ లు పంపుతారని గతంలో ఇదేవిధంగా నాలుగైదు సార్లు మెసేజ్ లు వచ్చాయని నిలదీయడంతో పొరపాటున జరిగింది అన్న వైద్య సిబ్బంది. ఈ విధంగా ఆధార్ కార్డు నెంబర్ ఉంటే చాలు ఇంట్లో ఉన్న వారందరికీ టెస్టులు చేసినట్లు పేర్లు నమోదు చేయడం ఆ మెడికల్ కిట్లను తరలించి సొమ్ము వేసుకోవడం ఇక్కడ వైద్య సిబ్బందికి పరిపాటి అయిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడుతున్న సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత రవీంద్రనాథ్ రెడ్డికి

# మాతృ వియోగం

**కర్మక్రియలకు హాజరైన ఎంపీ మిథున్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

**చిన్నగొట్టిగల్లు మే 24సూర్య న్యూస్ :** చిన్నగొట్టిగల్లు మండలం బత్తినవారిపల్లిలో నివాసముంటున్న వైఎస్ఆర్సీపీ సీనియర్ నేత రవీంద్రనాథ్ రెడ్డి తల్లి మేకల ఈశ్వరమ్మ





ఈనెల14వ తేదీన మరణించారు. అనంతరం 24వ తేదీన శనివారం జరిగిన దశదిన కర్మక్రియలకు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు హాజరయ్యారు. ఈశ్వరమ్మ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం అక్కడకు వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రతి ఒక్కరినీ పలుకరించారు. ఈశ్వరమ్మకు నివాళులు అర్పించిన వారిలో చిన్నగొట్టిగల్లు మండల ఎంపీపీ యుగంధర్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ సామకోటి సహదేవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సింహాల మోహన్,సర్పంచ్ సాకిరి భూపాల్ , విజయ్ కుమార్, రామ్మూర్తి, గురుశంకర్ తదితరులు పాల్గొన్నారు.


## రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు

**చౌడేపల్లి మే 24 సూర్య న్యూస్** మండలంలోని రాజనాలబండపై శనివారం సత్యప్రమాణాల జోరు కొనసాగింది. ఈ ప్రాంతం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి



విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాజనాలపై వెలసిన ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. కొందరు సొమ్ము పోగొట్టుకున్న వారు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. అనుమానితులు అధిక సంఖ్యలో తరలివచ్చి సత్య ప్రమాణానికి పూనుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే అభిషేకము అలంకరణ గావించారు. సత్య ప్రమాణాలకు వచ్చిన భక్తులు స్వామి వారి మహిమలు తెలుసుకొని ప్రమాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల తనిఖీలు




**జగ్గయ్యపేట మే24 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట ఎక్సజ్ స్టేషన్ పరిదిలోని 13 వైన్ షాపు లను మరియు రెండు బార్ షాపులను శుక్రవారం రాత్రి ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బిజినెస్ షెడ్యూల్ ప్రకారం రాత్రి 10 గంటల తరువాత మద్యం అమ్మకాలు చేయవద్దని,అదే విదంగా బార్ షాపులు రాత్రి 11 గంటల తరువాత అమ్మకాలు చేయకూడదని ఆదేశించారు. అనధికారికంగా షాపుల దగ్గర మద్యం సేవించడానికి అనుమతి లేదని,.నిబంధనలను అతిక్రమించినన వారి పైన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోలింగ్ లో జగ్గయ్యపేట ఎక్సయిజ్ సిఐ గురువయ్య,ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయానికి స్వల్పంగా వరద నీరు

**శ్రీశైలం ప్రాజెక్టు మే 24 సూర్య న్యూస్** శ్రీశైలం జలాశయానికి శనివారం స్వల్పంగా వరద నీరు చేరుతుంది. ఎగువ సుంకేసుల ద్వారా సాయంత్రము 6 గంటల సమయానికి



6,560 క్యూసెక్కుల నీరు చేరుతుంది. ప్రస్తుతానికి ఎగువ జూరాల నుండి నీటి ప్రవాహం కొనసాగడం లేదు. అలాగే గడచిన 24 గంటల వ్యవధిలో జలాశయము బ్యాక్ వాటర్ నుండి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ ఇరిగేషన్ కు 800 క్యూసెక్కుల నీటిని, ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రము నుండి 5,824 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ 2.890 మిలియన్ యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తిని చేశారు. అదే సమయానికి జలాశయ నీటిమట్టం 818 అడుగులుగా ఉంది. నీటి నిలువ సామర్థ్యం 39.3750 టీఎంసీలుగా ఉంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు.

### మారుమూల పల్లెలను సైతం ప్రతి ఇంటికీ మంచినీరు అందించడమే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం :క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు

**తూర్పుగోదావరి /గోకవరం మే 24సూర్య న్యూస్:** మారుమూల పల్లెలను సైతం పరిగణలోకి తీసుకుని పట్టణాలతో పోటీపడే విధంగా అన్ని సదుపాయాలను గ్రామాలలో



కూటమి ప్రభుత్వం కల్పి స్తుందని గోకవరం మండల క్లస్టర్ ఇన్చార్జ్ కన్నబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి మంచినీరు అందించడమే లక్ష్యంగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. స్థానిక శాసనసభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ సారధ్యంలో జగ్గంపేట నియోజవర్గం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందన్నారు.ఇందులో భాగంగా కృష్ణుని పాలెం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి కొత్తూరు గ్రామమునకు 20వేల లీటర్ల కెపాసిటీతో జె జె యమ్ నిదురతో 17.20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఏనుగులతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, కొత్తూరు గ్రామం చిన్నదైనప్పటికీ నిత్యం మంచినీరు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణకుమారి, రూరల్ వాటర్ సప్లై సహాయ ఇంజినీర్ యం వి రామకృష్ణ ,మండల టీడిపి ఉపాధ్యక్షులు మండిగ బాలాజీ, మండల టీడిపి మీడియా కో-ఆర్డినేటర్, కృష్ణునిపాలెం గ్రామపంచాయతీ అధ్యక్షులు కొంగరపు రాజు, మండల రైతు కమిటీ సెక్రటరీ బోలకొండ రాజారెడ్డి, 3వ బూత్ ఇంచార్జ్ దిబ్బ శ్రీను, మాజీ సర్పంచ్ రౌతు వెంకటేశులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యావకాశాలను మైనారిటీ ఉర్దూ విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

**విద్యతోనే ఉన్నత స్థాయి సాధ్యం..ఉర్దూ భాష అభివృద్ధి కి ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తాం**

**డీ ఎస్ సి ఉర్దూ మెటీరియల్ పంపిణీ చేసిన టి. డీ. పి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**







**నంద్యాల మే24సూర్య న్యూస్:** మైనారిటీల విద్యాభివృద్ధి కేంద్రం( సి ఈ డి ఎం) తయారుచేసిన డి ఎస్ సి ఉర్దూ మెటీరియల్ను స్థానిక ఎన్ టి. ఆర్. ఫంక్షన్ హాల్ లో జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన 150 మంది ఉర్దూ అభ్యర్థులకు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, యువకులకు మార్గదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అభ్యర్థులకు పంపిణీ చేశారు. జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సి. అబ్దుల్ సత్తార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఇతర అతిథులు గా జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ కో ఆర్డినేటర్ ఫజ్లులూర్ రెహమాన్, ప్రముఖ బహు బాష కవి సత్తార్ ఫైజి, ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు అంజద్ బాష సిద్ధిఖి, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రసిడెంట్ కే. జి. ఖాజ హూసెన్, రాష్ట్ర కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్, అధ్యక్షురాలు షమీంబాను, తదితరులు పాల్గొన్నారు..మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మీద వ్రాసిన కవితల ను సత్తార్ ఫైజి చదివి వినిపించారు, హాజరైన వారు ఉల్లాసముగా ఉత్సాహం గా విన్నారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులకు, ఉర్దూ భాష అభివృద్ధి కి, జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ కు ఎల్లప్పుడూ తొడ్పాటు అందిస్తూ,ఉర్దూ అభ్యర్థులు డీ. ఎస్. సి లో మంచి ర్యాంకులు సాధించటకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ ఫారూఖ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ అభ్యర్థుల కు ఉచిత మెటిరియల్ పంపింపిని చేయుటకు చర్యలు తీసుకుడం తొ ఉర్దూ అభ్యర్థుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.అంజద్ భాషా సిద్ధిఖి, ప్రముఖ అడ్వకేట్ ఖలీల్ మాట్లాడుతూ యువకులకు మార్గదర్శి గా ఉంటూ రాజకీయం లో రానిస్తున్న ఎన్. ఎమ్. డీ ఫిరోజ్ కు రాజకీయం లో మంచి భవిష్యత్తు ఉంటుందని, రాజకీయ ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కొరుకుంటు న్నారు.ఈ సందర్భంగా ఎన్. ఎమ్. డీ ఫిరోజ్ మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత స్థాయి సాధ్యం అవుతుందని, సమాజంలో ఏ రంగంలో రాణించాలన్నా విద్య అవసరం, ఆవశ్యకత ఎంతో ముఖ్యమని అన్నారు.డి ఎస్ సి అభ్యర్థులు చదువును ఇష్టపడాలని, విజయం సాధించడానికి దృఢ సంకల్పంతో కష్టపడి ఫైరొజ్ సూచించారు ఉర్దూ విద్యార్థులకు విద్యా పరం గా జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో చేస్తున్న అబ్దుల్ అజీజ్, అధ్యాపకులు బృందం ల కృషి ని కొనియాడారు.తదనంతరం జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన అభ్యర్థుల కు ఎన్ఎండి ఫిరోజ్ చేతుల మీదుగా ఉచిత ఉర్దూ డీ. ఎస్. సి మెటీరియల్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టి. డీ. పి నాయకుడు భీమ్ శంకర్, తోట రామయ్య పెద్దా సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు.

## హలో బీసీ చలో ప్రొద్దుటూరు

**జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరావు యాదవ్**

**కర్నూలు మే 24సూర్య న్యూస్** పట్టణంలో వై.ఎస్. ఆర్ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం



జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు , రాష్ట్ర బీసీ కార్యదర్శి మద్దిలేటి, గొర్రెల సంగం అధ్యక్షులు కె.ఏ.శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వై.నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ 26 తేదీన బీసీల సమస్యల పై జరుగు సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హాజరు కావడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అలాగే బీసీల సమస్యల పై ప్రతి ఒక్కరూ చర్చించాలని తెలియజేశారు.ప్రస్తుత తెలుగుదేశం పార్టీ బీసీల కులగనన చేపట్టబోతున్నందుకు, బీసీల కొరకు 47 కోట్ల బడ్జెట్ కేటాయించినందుకు గాను, 24 శాతం నుండి 34% వరకు స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పించినందుకు, ప్రతి జిల్లాలో బీసీ భవనాల నిర్మాణాన్ని చేపట్టినందుకు, బీసీలకు 50% శాతం కల్పించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**బీసీల యొక్క చిరకాల డిమాండ్స్:** 1.చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.

2.బీసీలకు అన్ని రంగాలలో సమచేసే స్థానం కల్పించాలి.

3. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి, ప్రకారం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలి.

4. మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ క్వాటా ఇవ్వాలి.

5. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి.

పై సమస్యల పై చర్చించి పోరాడేందుకు బీసీ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని తెలియజేశారు.

## ఈనెల 26 వ తేదీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**కర్నూలు మే 24సూర్య న్యూస్:** ఈనెల 26 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.ఇన్మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు

## అంకితభావంతో పనిచేయాలి

**అట్టడుగు వర్గాల విద్యార్థులు విద్యను అభ్యసించేలా చేయాలి:శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**





**మిర్యాలగూడ మే 24 సూర్య న్యూస్** నియోజకవర్గ మండలాల్లో ఉపాధ్యాయులకు నిర్వహించబడు తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ముగింపులో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత పూజింపబడే స్థానం ఉపాధ్యాయుల దేనని పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి విద్యా హామీ ఇచ్చి విద్యార్థులను చేర్పించాలని తెలిపారు.నియోజకవర్గ స్థాయిలో ఎక్కువ నమోదు చేయించిన ఉపాధ్యాయులను గుర్తించి కనివిని ఎరుగని రీతిలో ఉపాధ్యాయ దినోత్సవం రోజు సన్మానిస్తామని ఉపాధ్యాయులందరూ పోటీపడి పనిచేయాలని పేర్కొన్నారు.ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో దశలవారీగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.అనంతరం ఐదు రోజులు క్రమశిక్షణతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు బాలాజీ నాయక్ , వరలక్ష్మి , బాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన షేక్ అఫ్రోజ్

**16వ సారి రక్తదానం చేసి గ్రామ సర్వేయర్ అఫ్రోజ్**

**చిలకలూరిపేట మే24సూర్య న్యూస్:** తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని రెడ్ క్రాస్ భవనంలో నేడు జరిగిన రక్తదాన శిబిరంలో పసుమర్రు గ్రామ సచివాలయం1 సర్వేయర్ గా



విధులు నిర్వహిస్తున్న షేక్ అఫ్రోజ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 16 సార్లు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు,అంతేకాకుండా అమ్మి ఫౌండేషన్ ( %ూవీవీ× ఖీూఖచీణూు×ూచీ% )ద్వారా చాలా మందికి అత్య అవసర సమయాల్లో గర్భిణులకు,గుండె ఆపరేషన్ లకు ప్రమాదాల బారిన పడి రక్తం అవసరమైన వారికి మా ఫౌండేషన్ ద్వారా అందించమని తెలియజేశారు.ముఖ్యంగా నేడు మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజీ కోసం నిర్వహించిన రక్త దాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేయడం ఈ అవకాశాన్ని కల్పించిన తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ కి పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ ,స్థానిక శాసన సభ్యులు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పేట తహసీల్దార్ కార్యాలయం నందు రక్తదాన శిబిరం

**ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట మే24సూర్య న్యూస్:** తహసీల్దార్ కార్యాలయం నందు ఉన్న రెడ్ క్రాస్ భవనంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు,తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ హాజరైనారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రక్తదానం చాలా విలువైనదని అన్ని దానాలలో కన్నా రక్తదానం ముఖ్యమైనదని ఒకరు రక్తదానం చేయడం వలన ముగ్గురి జీవితాలను కాపాడవచ్చునని రక్త దానం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని, అదేవిధంగా పేటలో రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ కు రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేయడానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేసిన తాసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ కి, కమిషనర్ శ్రీహరి బాబు కి ,రక్త దానం చేసిన వారికి అభినందనలు తెలియజేశారు.అనంతరం తహసీల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ వేసవి కారణంగా జిల్లాలో తక్కువ రక్తం నిల్వలు ఉండటం వలన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఐఏఎస్ ఆదేశాల మేరకు ఈరోజు చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయం తరుపున రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని,రక్త దానం ప్రాణదానం రెండు ఒకటేనని, అత్యవసర సమయాల్లో రక్తదానం ప్రాణాలను నిలుపుతుందని ముఖ్యంగా చిలకలూరిపేట జాతీయ రహదారి నిత్యం ఎవరో ఒకరు ప్రమాదాలకు గురవుతుంటారని ప్రమాదాలలో రక్తం అందక ప్రాణాల కోల్పోయే ప్రమాదం ఉన్నందున ఇటువంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.ఈ శిబిరం




నందు 21 మంది రక్తదానం చేశారు రక్తదానం చేసిన వారికి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేత ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి , మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస గుప్తా , బత్తుల మురళి , చిలకలూరిపేట సబ్ బ్రాంచ్ సభ్యులు జంపని భాస్కరరావు , విన్సెంట్ పాల్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమీజా , ప్రభుత్వ ఉద్యోగులు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 25 మే, 2025

### కూటమి ప్రభుత్వ అభివృద్ధి వైఖరిపై
# వైసిపి సమీక్ష సమావేశం

**జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి నివాసంలో వైఎస్ఆర్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమీక్ష సమావేశం**

**కోనసీమ /రావులపాలెం మే 24 సూర్య న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన సంస్థాగత నిర్మాణంపై సమీక్షా సమావేశం



నిర్వహించారు. మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీల అనుబంధ విభాగాల కమిటీల నియామకాల గురించి అలాగే జూన్ 4వ తేదీన నిర్వహించనున్న ప్రభుత్వ వైఫల్యాలపై జరిగే కార్యక్రమం గురించి చర్చించుకున్నారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను , ప్రభుత్వ యొక్క వ్యతిరేక విధివిధానాలపైన గట్టిగా పోరాడాలని ఎమ్మెల్యే, మంత్రులు, ఎమ్మెల్సీలు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటరీ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి గారు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,పి ఎ సి సభ్యులు పినిపే విశ్వరూప్ ,తోట త్రిమూర్తులు, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ , బొమ్మి ఇజ్రాయిల్ , జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు పొన్నాడ సతీష్ కుమార్ , గొల్లపల్లి సూర్యారావు, పినిపే శ్రీకాంత్, పిల్లి సూర్య ప్రకాష్, గన్నవరపు శ్రీనివాసరావు , మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్**

**కర్నూలు మే 24సూర్య న్యూస్:** రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్



ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహ దారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు.మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా,డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

### మత్తు పదార్థాలకు బానిసలైన వ్యక్తులను
# కౌన్సిలింగ్ నిర్వహించాలి

**నార్కోడ్ సమన్వయ సమావేశం :నిర్వహించిన జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్**





**నెల్లూరు మే 24 సూర్య న్యూస్ :** నెల్లూరు జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమన్వయ సమావేశం నీ శనివారం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో నిర్వహణ.1972 అనే టోల్ ఫ్రీ నంబర్ కు మత్తుప దార్థాలు, గంజాయి రవణా, కలిగి ఉన్నా, అమ్మినా, సేవించినా ఫిర్యాదు చేయవచ్చు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగించాలి అని కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు.వేసవి సెలవులలో తల్లిదండ్రులు వారి పిల్లల నడివడిక, ప్రవర్తనపై పరిశీలిస్తూ ఉండాలి.. సెలవుల అనంతరం చేయవలసిన అవగాహన కార్యక్రమాలపై దిశానిర్దేశం చెయ్యాలి అని చెప్పరు..గంజాయి సంబంధిత కేసులలో ముద్దాయిలు ప్రవర్తనలో మార్పురాకుంటే వారిపై పీ.డీ చట్టం కింద కేసులు నమోదుకు ఆదేశాలు చేస్తాము అని చెప్పారు.మాదకద్రవ్యాల కింద గంజాయే కాదు. ఇతర మత్తు కలిగించే మెడికల్(అనస్తీషియ) ఉత్ప్రేరకాలు కూడా సమాజానికి ప్రమాదమే అని చెప్పారు.మత్తు పదార్థాలకు బానిసలైన వ్యక్తులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి జీవితాలు బాగుచేయాలి అని చెప్పారు.వేసవి సెలవుల అనంతరం, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరిస్తూ, స్కూల్స్, కళాశాలలో ఈగల్ క్లబ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేసిన అవగాహనా ఉండాలి అని చెప్పారు.మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాల ను అరికట్టేందుకు విద్యా సంస్థల గోడల పై ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ను ప్రదర్శించాలి అని కోరారు. హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలి. ప్రజలలో స్వచ్ఛంద మార్పును తీసుకురావాలి.మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు జిల్లాలోని ఆర్టీసీ, రైల్వే రవాణా మొదలగు వ్యవస్థల సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి అని చెప్పారు తదుపరి అడిషనల్ యస్.పి.(అడ్మిన్) మత్తు పదార్థాలు, గంజాయి విక్రయాలు, అక్రమ రవాణా అరికట్టెందుకు చేపడుతున్న ప్రణాళిక పిపిటి ద్వారా వివరించారు. అనంతరం ఎన్ కోడ్ కమిటీ స్టేక్ హోల్డర్స్ మాట్లాడుతూ వారివారి సలహాలు, సూచనలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, డి ఎం అండ్ హెచ్ ఓ, ఆర్ ఐ ఓ, డీఈవో టెర్రిటోరియల్ ఫారెస్ట్ ఆఫీసర్, జే డి అగ్రికల్చర్, జాయింట్ కమీషనర్ కమర్షియల్ ట్యాక్స్, ఇండియన్ కోస్ట్ గార్డ్ కమాండెంట్, ఆర్డిఓ కె.పి పోర్ట్ సీఈవో ఇంటలిజెన్స్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్.సి.యం నూతన దేవాలయం ప్రారంభోత్సవం

**ప్రారంభోత్సవానికి ఇచ్చేసిన ఆర్.సి.యం అగ్ర పీఠాధిపతి,పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు**

**కిర్లంపూడి మే 24 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన కిర్లంపూడి ఎస్సీ పేటలో చుట్టుప్రక్కల ఎక్కడా లేని విధంగా నూతనంగా నిర్మించిన క్రైస్తవుల సహాయ మాత నూతన దేవాలయాన్ని శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ప్రత్తిపాడు విచారణ కర్త కె చిన్నప్ప,దేవాలయం కమిటీ సభ్యులు,సంగస్థులు ఆధ్వర్యంలో నిర్మించిన దేవాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విశాఖ అగ్ర పీఠాధిపతులు ఉడుముల బాల ముఖ్య అతిథిగా పాల్గొని ఆర్ సీ ఎం ఆచార పద్ధతుల్లో నూతన దేవాలయాన్ని ప్రారంభించడమే కాకుండా,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఆలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన విశాఖ అగ్ర పీఠాధిపతి డాక్టర్ ఉడుముల బాలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,సంఘస్తులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహారాణిపేట విచారణ కర్తలు రెవరెండ్ ఫాదర్,బాలశౌరి,జ్ఞానాపురం విచారణ కర్తలు రెవరెండ్ ఫాదర్,జాన్ ప్రకాష్,మాజీ మంత్రి,జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోట నరసింహం,జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు,ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ





గిరిబాబు,కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్,జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్,ప్రముఖ పారిశ్రామిక వేత్తలు గణేశుల రాంబాబు,గణేషుల లక్ష్మణరావు, జగపతినగరం గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలతా రాంబాబు,మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబి, మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు,వైసిపి నాయకులు తోట బాబ్జి,అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబుతోపాటు విశాఖ జిల్లా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నుండి అధిక సంఖ్యలో ఆర్ సి ఎం సంఘస్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు విచారణ కర్త కె చిన్నప్ప,దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భారీ వ్యయం తో నిర్మించిన ఆలయ నిర్మాణానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరితోపాటు, ఆలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

### పార్టీ కోసం కష్టపడే వారికి...
# పదవుల్లో ప్రాధాన్యత

**మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి**

**నెల్లూరు మే 24 సూర్య న్యూస్** ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి పార్టీ కోసం కష్టపడే వారికే పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.




మెడికల్ కాలేజీలోని క్యాంపు కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జిలు ముఖ్య నేతలతో ఆయన సమీక్ష నిర్వహించారు. సిటీ పరిధిలోని ఐదు దేవాలయాల కమిటీ చైర్మన్ లు, పాలకమండలి సభ్యుల ఎంపికపై కసరత్తు చేశారు. అందరి అభిప్రాయాలను తీసుకొని.. పారదర్శకంగా పదవుల్లో ప్రాధాన్యత ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అన్ని కులాలు తనకు సమానమేనని వ్యాఖ్యానించిన మంత్రి నారాయణ, పదవుల కేటాయింపుల్లో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తానన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండా మంచి పదవులే వస్తాయని భరోసా ఇచ్చారు. పదవులు వచ్చిన వారు దాన్ని అలంకారప్రాయంగా కాకుండా బాధ్యతగా స్వీకరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేతారెడ్డి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, నగర అధ్యక్షులు మామిడాల మధు.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

### పెంటకోట నాగబాబు కుమారుడికి
# జ్యోతుల చంటిబాబు పరామర్శ

**కిర్లంపూడి మే 24సూర్య న్యూస్:**

జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు కుమారుడు పెంటకోట పృథ్వి అభి ని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు శనివారం పరామర్శించారు.నాగబాబు



కుమారుడు పృథ్విఅభి ఇటీవల కాలుకి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు జగపతినగరంలోని పెంటకోట నాగబాబు ఇంటికి చేరుకొని పృద్విఅభి ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, లంక మూర్తి, యల్లపు నానాజీ,కాళ్ళ పోలారావు, తదితరులు ఉన్నారు.

# ఎద్దుల బండిని ఢీకొన్న కారు



**గోరంట్ల మే 24 సూర్య న్యూస్:** మండలంలోని బూదిలి వద్ద గల పాపిరెడ్డి పల్లి బస్ స్టాప్ సమీపంలో రోడ్డు దాటుతున్న మహిళలు తప్పించకు ఎదురుగా వెళుతున్న ఎద్దుల బండిని కారు ఢీకొనడంతో పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వీధిరెడ్డిపల్లి నరసింహప్ప అన్న వ్యక్తి తీవ్రంగా గాయపడటంతో పాటు ఒక ఎద్దుకు గాయాలు అయినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు, కొత్తచెరువు వైపు నుండి బెంగళూరుకు వెళ్తున్న కారు ఎద్దుల బండి నీ ఢీకొనడం జరిగిందన్నారు,వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

### ముమ్మరంగా కొనసాగుతున్న తెలుగుదేశం పసుపు పండగ
# మహానాడు 2025 సభా వేదిక పనులు

**పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట మే 24సూర్య న్యూస్:** కడప లో తెలుగుదేశం పార్టీ జాతీయ మహానాడు ఈనెల 27, 28, 29 తేదీలలో నిర్వహించేందుకు కడప జిల్లా మండలం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం గ్ర సభా వేదిక వద్ద ప్రతినిధులు కూర్చోవడానికివ చేస్తున్న ఏర్పాటులను పర్యవేక్షించిన మహానాడు కమిటీ సభ్యులు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్, ఎమ్మెల్సీ రాం భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

## జూన్ 4,5 తేదీలలో జిల్లాలో పెన్షన్, జి పి ఎఫ్ కేసుల అదాలత్

**నెల్లూరు మే 24 సూర్య న్యూస్** పెండింగ్‌లో ఉన్న పెన్షన్ కేసులు, జి పి ఎఫ్ కేసులను సమీక్షించి పరిష్కరించడానికి జూన్ 4, 5 తేదీలలో నెల్లూరు, వింజమూరు లలో పెన్షన్ మరియు జి పి ఎఫ్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ ఒక ప్రకటన లో తెలిపారు.పెన్షనర్ల మరియు జి పి ఎఫ్ చందాదారులకు సేవలను సకాలంలో సమర్థవంతంగా అందించడం కోసం జిల్లాలోని డి డి ఒ లకు విజయవాడ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం వారు అవగాహన కల్పిస్తారని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న పెన్షన్ కేసులు, జి పి ఎఫ్ కేసులను సమీక్షించి పరిష్కరించడానికి, జూన్ 4 న నెల్లూరులో మరియు 5 వ తేదిన వింజమూరులో పెన్షన్



అదాలత్ నిర్వహిస్తారన్నారు. ఇందుకు గాను జిల్లా ట్రెజరీ అధికారి ని నోడల్ అధికారిగా నియమిస్తున్నట్లు వివరించారు. కావున పెండింగ్‌లో ఉన్న పెన్షన్ కేసులు/జి పి ఎఫ్ కేసులను పరిష్కరం పొందేందుకు పెన్షనర్లు మరియు జి పి ఎఫ్ చందాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా లోని అన్ని శాఖల డి డి వొ లు వారి సిబ్బందికి తెలియపరచాలని కోరారు.

# రాజమండ్రి లో ఆర్ అండ్ బి యార్డు దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం

**రూ.5.72కోట్లతో లెగసీ వేస్టు మేనేజ్మెంటు ప్లాంట్ కు శ్రీకారం...రాష్ట్రం, కేంద్రం, నగరపాలక సంస్థ సహకారంతో ఏర్పాటు:ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం మే 24సూర్య న్యూస్:** నగరంలో ఆర్ అండ్ బి కంపోస్టు యార్డు సమీపంలోని ప్రజలు దశాబ్ద కాలంగా ఎదుర్కొంటున్న దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రూ.5.72 కోట్లతో పేపర్ మిల్లు ఎదురు రోడ్డులోని డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన లెగసీ వ్యర్థాల నిర్వహణ (వేస్టు మేనేజ్మెంటు) ప్లాంట్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ...బయో ట్రీట్మెంట్ అయ్యాక చిన్న వ్యర్థం కూడా ఉండదని అన్నారు. రాష్ట్రం, కేంద్రం, నగరపాలక సంస్థ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ప్లాంట్ ఏర్పాటు ఆరునెలల్లో పూర్తవుతుందని, అక్టోబరు 2 నాటికి స్థానిక 42, 45, 46 వార్డుల ప్రజలు దుర్వాసన నుంచి ఉపశమనం పొందుతారని అన్నారు. కాకినాడ మాదిరి రాజమండ్రిలో కూడా జిందాల్ తో ఒప్పందం చేసుకుంటామని, ఇప్పటికేప్రభుత్వంతో ఎంవోయూ అయిందని, మంత్రి నారాయణ ఆరు ఎకరాల్లో దీని కోసం చర్యలు





చేపడుతున్నారని ఆయన చెప్పారు. కమిషనర్ దృష్టి సారించారని, ఇది అమలు జరిగితే సాయంత్రం ఇళ్ళలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించి ట్రీట్మెంట్ చేస్తారని ఆయన తెలిపారు. క్వారీ ప్రాంతంలోని చౌడేశ్వరి నగర్ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆర్.అండ్ బి సమీపంలో ఉన్న కమ్యూనిటీ హాలును గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఇప్పుడు రూ. 50 లక్షలతో తిరిగి బాగు చేయిస్తున్నామని చెప్పారు. ఈ ప్రాంతంలోని 5 వేల మంది ప్రజలకు ఉపయోగపడే విధంగా రైతు బజారు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# కడపలో మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**మంత్రులు ఇతర నాయకులతో కలిసి ఏర్పాట్ల పర్యవేక్షణ**
**జగన్ రెడ్డి సొంత జిల్లాలో టిడిపి సత్తా చూపుతామన్న దగ్గుపాటి**

**వైస్సార్/ కడప మే24సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంగా ఈనెల 27వ తేదీ నుంచి జరగనున్న మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే



దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు. శనివారం సాయంత్రం ఆయన మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, సహచర ఎమ్మెల్యేలు,



అనంతపురం ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ఇతర నాయకులతో కలిసి మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సభా వేదిక, వీఐపీల గేలరీ, కార్యకర్తల గ్యాలరీలలో ఏర్పాట్లను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం మహానాడు నిర్వహణ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం అయ్యారు. పలు అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జగన్ రెడ్డి సొంత జిల్లాలో తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నది ఈనెల 27 నుంచి చూపిస్తామన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ పసుపు పండుగలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

## ఉత్తమ విద్యార్థి పురస్కారాల వేడుక పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**పామిడి మే 24 సూర్య న్యూస్** జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఉత్తమ ప్రతిభా పురస్కారాల పోస్టర్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఏపీఎస్ఎఫ్ మరియు ఇన్స్పైర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి లో 550 మార్కుల పైన సాధించినటువంటి విద్యార్థులు విద్యార్థులకు కులాలు, మతాలకు అతీతంగా ఉత్తమ విద్యార్థి పురస్కారాలు అందజేయడం అభినందనీయమనిఈ సదవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులందరూ సభ్యులు చేసుకోవాలని కోరారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ ప్రధాన కారకులు ఆకులు రాఘవేంద్ర ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అన్నారు. ఈ ఈ సందర్భంగా ఆకుల రాఘవేంద్ర మాట్లాడుతూ 550 పైన వచ్చిన విద్యార్థుల మీద ఈ అవకాశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర ఏపీఎస్ఎఫ్ నాయకులు గురుసాయి , పవన్ కుమార్ రెడ్డి ,ఇన్స్పైర్ స్వచ్ఛంద సంస్థ కో కన్వీనర్స్ లెక్చరర్ చంద్రశేఖర్ , వాసు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

**మార్చి,ఏప్రిల్ రెండు నెలల వేతనాలు ఇవ్వకుండా ఉండటం చాలా దారుణం**

**రాజమహేంద్రవరం మే 24సూర్య న్యూస్:** దివాన్ చెరువు పంచాయితీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ )అనుభంధం యూనియన్ అధ్యక్షులు అక్కిరెడ్డి గణపతి




అధ్యక్షతన దివాన్ చెరువు సీఐటీయూ ఆఫీసు నందు సమావేశం జరిగింది. ఈ సమావేశం లోసీఐటీయూ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి బి. వి.ఎన్.పూర్ణిమ రాజు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల మార్చి,ఏప్రిల్ రెండు నెలల వేతనాలు ఇవ్వకుండా ఉండటం చాలా దారుణం అని వెంటనే మీ నెల జీతం తో కలిపి 3 నెలల జీతం జూన్ 1వ తేదీన చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయితీ పారిశుధ్య కార్మికులు గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరికి ఈ ఎస్ ఐ, సౌకర్యం లేకపోవడం చాలా బాధాకరం అని,కనీస వేతనాలు కల్పించాలని,కార్మిక చట్టాలు అమలు చేయాలని,అందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, లీ వు ,సౌకర్యాలు కల్పించాలని,పని లో కి జోళ్ళు,కొబ్బరినూనె,సబ్బులు ,గ్లౌస్ లు ,వర్షాకాలం రైన్ కోట్లు ఇవ్వాలని,తుక్కు ట్రాక్టర్లు పాడై పోయి కార్మికులకు కాళ్ళకు గాయాలు అయ్యి ప్రాణ పా య స్థికి చేరుకున్న వైద్యసహాయం అందించక పోవడం అన్యాయమని వేమగిరి పెద్ద రాంబాబుకు వైద్యాఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సమస్య ఉంటే నా దగ్గరకు రండి

**మండల అధ్యక్షులుకు సహకరించండి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కొడవలూరు మే 24 సూర్య న్యూస్:** మండలంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దగ్గరికి వచ్చి పరిష్కరించుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు రెడ్డికి



అందరూ సహకరించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చెప్పారు. ఆమె శనివారం నాడు కొడవలూరు మండలం కేంద్రం లోని కొడవలూరు హైస్కూల్ దగ్గర వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా నిర్మించిన అమృత ధార వాటర్ ప్లాంట్ వి పి ఆర్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నాయకుడు ప్రజలకు పనులు చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆమె కోరారు. వాటర్ ప్లాంట్ ను కొడవలూరు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్చార్జి ముంగమూరు .శ్రీహరి రెడ్డి, టిడిపి పార్టీ ఆర్గనైజర్ జీ వీ ఎన్ శేఖర్ రెడ్డి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి నాయకులు అమరేందర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**రానున్న వర్షాకాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా రూ.3.03 కోట్లతో 54 ట్రాన్స్ ఫార్మర్లు :ఎమ్మెల్యే బత్తుల బలరాం**

**తూర్పుగోదావరి /రాజానగరం మే24 సూర్య న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ శనివారం తన కార్యాలయంలో జరిగిన విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం అధికారులు సహకరించాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలో 144 ట్రాన్స్ ఫార్మర్లు లు మంజూరు కాగా అందులో త్వరితగతిన 54 ట్రాన్స్ ఫార్మర్లు రూ.3.03 కోట్లతో త్వరితగతిన పూర్తి చేసినందుకు అధికారులను ఆయన అభినందించారు. రూ.2.36 కోట్లతో 40 ట్రాన్స్ ఫార్మర్ల పనులు ప్రగతిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. 28 ట్రాన్స్ ఫార్మర్ల లోడ్ లను దగ్గర లో ఉన్న వాటితో అడ్జస్ట్ చేశామని వారు వివరించారు. అందులో 19 ట్రాన్స్ ఫార్మర్ల పనులు ప్రగతిలో ఉన్నాయని చెప్పారు. నియోజకవర్గంలో 433/11కె. వి. సబ్ స్టేషన్ ప్రగతి ఆయన సమీక్షిస్తూ



ముక్కినాడ 433/11కె. వి. సబ్ స్టేషన్ భూమి కేటాయింపు వేగవంతం చేయాలని రాజానగరం తహసీల్దార్ కి సూచించారు. కలవచర్ల ఇండస్ట్రియల్ పార్క్ లో 433/11కె. వి. సబ్ స్టేషన్ మంజూరు కు వెంటనే భూమి బదలాయించాలని %.వీ.,ఞా××జ% ని ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు ఆదేశించారు. రాజానగరం ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఏప్రిల్ 17న ప్రారంభించిన 33 కెవి సబ్ స్టేషన్ పనులు ప్రగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు కోటికేశవరం లో 433/11కె. వి. సబ్ స్టేషన్ మంజూరు మరోసారి ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తామని ఆయన తెలిపారు. దెబ్బతిన్న 565 ఎలక్ట్రికల్ పోల్స్ పనులకు రూ.85 లక్షలు కేటాయించారని అందులో 421 పోల్స్ పనులు పూర్తి కాగా మిగిలిన 144 పోల్స్ పనులు త్వరితగతిన గతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశం లో APEPDCL EE,DEEli AEE లు పాల్గొన్నారు.

## ప్రజలపై భారాలు మోపడం దారుణం: సిపిఎం


**నందికొట్కూరు మే24సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరచి ప్రజలపై భారాలు మోపడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం



నాగేశ్వరావు అన్నారు, శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ 2025-26 సంవత్సరాల కు సంబంధించి పట్టణాలలో ఇంటి పన్ను 20 పెంచుతూ గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు, దీనివలన పట్టణ ప్రజలపై అదనపు భారం పడుతుందని ఎన్నికలలో తెలుగుదేశం కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పెంచబోమని హామీలు ఇచ్చారన్నారు, కూటమి ప్రభుత్వం మాట తప్పింది మరో 20 శాతం ఇంటి పన్నులను పెంచుతూ రీ సర్వే చేయించి 463కోట్లు రూపాయలు ప్రజలపై వేయడాన్ని ఆదేశాలు జారీ చేశారు, హామీలు ఇచ్చిన విధంగా ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలి, పెంచిన ఇంటి పన్నును ఉపసంహరించాలి, పెంచిన పన్నులకు వ్యతిరేకంగా పట్టణ ప్రజలు సంఘటితంగా ప్రతిఘటించాలని వారు కోరారు, ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పి. పక్కిరి సాహెబ్, టి గోపాలకృష్ణ, ఎస్ ఉస్మాన్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు కు భారీగా తరలి వెళ్లిన తెలుగుదేశం శ్రేణులు

**హిందూపురం మే 24 సూర్య న్యూస్** జిల్లా లో మినీ మహానాడుకు భారీగా టీడీపీ శ్రేణులు తరలి వెళ్ళడం లో సభ ప్రాంగణం కళకళలాడింది. మినీ మహానాడు కార్యక్రమం లో హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ పద్మభూషన్ అవార్డు రావడం



సందర్బంగా మొదటి ప్రత్తిపాదనలు మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రా చేనేత బిసి సంక్షేమ శాఖ మాత్యులు యస్. సవితమ్మ జిల్లా టీడీపీ అధ్యక్షులు వడ్డె అంజినప్ప ఎంపి బి. కె. పార్థసారథి పరిటాల సునిత పరిటాల శ్రీరామ్ తొ పాటు ఆయా నియోజక వర్గ శాసన సభ్యులు జిల్లా టీడీపీ నాయకులు హాజరై జ్యోతి ప్రజ్వల చేసారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకోసం శ్రమ పడి పార్టీని ముందుకు నడపించి వెన్నంటి ఉండి కష్ట పడిన కార్యకర్తలను పార్టీ ఎప్పుడు మరిచి పొదన్నారు. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి ప్రజల సంక్షేమనికోసం కృషి చేసిందని పేర్కొన్నారు. మానాయకుడు చంద్రబాబు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ఆయన పాలనలో మరింత అభివృద్ధి చెందగలదని నాయకులు తెలిపారు.

## వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు

**కిక్కిరిసిన వాడపల్లి వెంకన్న ఆలయం**

**ఆత్రేయపురం మే 17సూర్య న్యూస్:** శనివారం ఓరెత్తిన వర్షం ఆ వర్షంలోనే ఏడు ప్రదక్షిణాలు చేశారు భక్తులు కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు. అదే రోజు భారీగా వర్షం కురుస్తున్న భక్తులు మాత్రం వారి ప్రదక్షిణాలు ఆపలేదు, ఎలాగైనా స్వామివారి ముక్కును తీర్చాలని వారు ఏడు ప్రదక్షిణాలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని వారి మొక్కుబడిని చెల్లించుకున్నారు. మరి కొంతమంది భక్తులు రాత్రి వేళలో కాలనడకన నడిచి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు వేకుమజామునే స్వామివారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం,







ఐశ్వర్యలక్ష్మి హెూమం, బాలబోగం తదితర కార్యక్రమాలను శాస్రోక్తంగా నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి తీరువీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తులభారాలు, కానుకలు సమర్పించిన అనంతరం అన్న ప్రసాదంలో పాల్గొ న్నారు. రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. పగలు ఎండ, సాయంత్రం చిరుజల్లుల మధ్య భక్తజనం నోము ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ సేవల ద్వారా స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.52.35 లక్షలు లభించినట్టు ఉపకమీషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

## టీడీపీ కార్యాలయానికి విచ్చేసిన వినుకొండ ఎమ్మెల్యే జివి.ఆంజనేయులు

**పులివెందుల టౌన్ 24సూర్య న్యూస్ :** ఈనెల 27, 28, 29 కడపలో జరిగే మహానాడు ఏర్పాట్లను పరిశీలించాడానికి వెళుతూ ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు శనివారం మార్గమధ్యలో పులివెందుల తెలుగుదేశం కార్యాలయంకు విచ్చేశారు. ఈ సందర్భంగా



పులివెందుల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ బాషా, తెలుగుదేశం నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల చుట్టూ తిరగకుండానే అనుమతులు ఇస్తాం

**టౌన్ ప్లానింగ్ అనుమతులపై మంత్రి నారాయణ వెల్లడి**

**నెల్లూరు మే 24 సూర్య న్యూస్ :** మున్సిపల్ అనుమతుల కోసం అధికారులు, నాయకులు చుట్టూ తిరిగే పరిస్థితుల నుండి నేరుగా దరఖాస్తుదారుని ఇంటి వద్ద అనుమతులు మంజూరు చేసే విధానాన్ని తీసుకువస్తున్నట్లుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న టౌన్ ప్లానింగ్ అనుమతులపై టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత తదితరులతో కలసి మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగని రీతిలో పురపాలక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు. లే అవుట్ అనుమతులు, బిల్డింగ్ అనుమతులు తదితర మున్సిపల్ అనుమతుల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చేయడమే ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతయని అన్నారు. గతంలో అనుమతుల కోసం ఆన్లైన్ విధానాన్ని తీసుకొచ్చిన ఘనత తమదేనన్నారు. అవసరమైన అన్ని డాక్యుమెంట్స్ అందించిన దరఖాస్తుదారులకు 72





గంటల్లో అనుమతులు మంజూరు చేయాలన్నారు. అవసరమైన పత్రాలు సమర్పించని దరఖాస్తుదారులకు ప్రత్యేక కమిటీలు నేరుగా వారి ఇళ్ల వద్దకే వెళ్లి పరిశీలించి అక్కడికక్కడే అనుమతులు మంజూరు చేసే విధానాన్ని తీసుకువస్తామన్నారు. ఇందుకోసం నెల్లూరు నుండే ప్రారంభించి రాష్ట్ర%శీ%లోని ఇతర మున్సిపాలిటీలకు విస్తరిస్తామన్నారు. గత సంవత్సరకాలంగా పురపాలక శాఖలో అనేక సంస్కరణలను తీసుకువచ్చి పలు నిబంధనలను సడలించామని, అవసరమైతే మరిన్ని సంస్కరణలను తెస్తామన్నారు. మున్సిపల్ అనుమతుల కోసం అధికారులు, నాయకులు చుట్టూ తిరిగాలనే అపోహలను పోగొట్టాలని కోరారు. నెల్లూరు నగర పాలక సంస్థలో అనుమతుల గురించి వివరిస్తూ టౌన్ ప్లానింగ్ లో అందిన దరఖాస్తుల్లో 25 శాతం మందికి 3 రోజుల్లోను, 67 శాతం మందికి 10 రోజుల్లోను అనుమతులు మంజూరు చేశామన్నారు. మిగిలిన వాటిలో సరైన పత్రాలు అందించిన తదుపరి మంజూరు చేస్తామని వివరించారు. రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఇతర అధికారులు స్వయంగా ఆయా దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయటం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర టౌన్ ప్లానింగ్ అడిషనల్ డైరెక్టర్లు వరప్రసాద్, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నందన్, చీఫ్ సిటీ ప్లానర్ హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 25 మే, 2025

# ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సమీక్ష

## కోవిడ్ నిబంధనలు పాటించాలి :వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ

**తూర్పుగోదావరి /రాజానగరం మే 24సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణాలతోపాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలలో కోవిడ్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. శనివారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో యూనివర్సిటీ ప్రిన్సిపాల్స్, డీన్స్ తో వీసీ సమావేశమై పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కరోనా కేసులు మరలా నమోదవుతున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించడం, శానిటైజర్లతో చేతులు శుభ్రం చేసుకోవడం వంటి కోవిడ్ నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం కాకినాడ తాడేపల్లిగూడెం ప్రాంగణాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలలు కోవిడ్ జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సూచించిన నియమ నిబంధనలపై అందరికీ అవగాహన కల్పించి స్వీయ పరిరక్షణతో కోవిడ్ బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. అలాగే విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రాంగణ కళాశాలలు, అనుబంధ కళాశాలలు పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని కళాశాలలు మొక్కలు నాటి పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఎక్కువ మంది యువతను యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని చెప్పారు. నెల రోజులు పాటు వినూత్న రీతిలో యోగాంధ్ర ప్రోగ్రాం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు పాల్గొన్నారు.




## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన

# టిడిపి శ్రేణులు

**గోనెగండ్ల మే 24 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అల్వాల గ్రామంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జై నాగేశ్వర్రెడ్డి ఆదేశాలలో మేరకుటిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ బాషా,కాల్వ ప్రెసిడెంట్ కురువ శ్రీనివాసులుమాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి,ఎన్నో టీడీపీ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.టిడిపి సభ్యత్వం కలిగిన శ్రేణులుకు భీమా సౌకర్యంతో భరోసా కల్పిస్తోంది అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ మరియు భారత మిలటరీ బలగాలకు మద్దతుగా ర్యాలీ

**అనంతపురం /పుట్లూరు మే24సూర్య న్యూస్:** మండల కేంద్రంలో పార్టీలకతీతంగా ఆపరేషన్ సింధూర్ మరియు భారత సైనికులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం భారత దేశ సైనికులకు మరియు భారత మిలిటరీ అధికారులకు మరియు సింధూర ఆపరేషన్ చేసిన అధికారులకు ,పార్టీలకు అతీతంగా భారతదేశ ప్రజలు అండగా ఉంటామని ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. భారతదేశ ప్రజలు పాకిస్తాన్ మరియు భారత్ దేశానికి ఎప్పుడు యుద్ధం వచ్చిన భారత సైనికులకు అధికారులకు ఎప్పుడు అండగా ఉంటామని భరోసా కల్పించడానికి ఈ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల ప్రజలు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేశారు.

